

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 126 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 03, ఏప్రిల్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5


పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# పాస్టర్ హత్యకేసులో.. కొత్త మలుపు !

హత్యనా యాక్సిడెంటా !.?



ముమ్మాటికి హత్యేనంటున్న పాస్టర్ డెడ్‌బాడీ పైనున్న భయంకరమైన గాయాలు

విచారణ అధికారులారా క్రైస్తవ ప్రపంచాన్ని తప్పుదోవ పట్టించకండి

హత్యను... హత్యగా... నిరూపించకపోతే ఆంధ్రకూటని ప్రభుత్వం దోషిగా నింద మోయాల్సిందే ?

బ్రాందీ షాప్‌లో మందుకొంటున్న డూప్లికేట్ కిల్లర్ కీలక ఆధారం కాబోతున్నాడు?

పాస్టర్ ఫోనును ఎక్కడ లాక్కున్నారు అతన్ని ఎక్కడ కిడ్నాప్ చేశారు.?

పాస్టర్ ప్రవీణ్‌ను వెంబడించిన కారు ఎక్కడిది?

ఫేక్ వీడియోస్ సృష్టించిన డైరెక్టర్ కేసు విచారణలో కీలకంగా మార బోతున్నాడా!

విచారణ అధికారులరా! కేసు విచారణ ఫోకస్ అంతా బ్రాండ్ షాప్‌లోని కిల్లర్‌పై చేయండి

సోషల్ మీడియాకు ఫేక్ వీడియోస్ అందించిన బ్రోకర్ గాళ్లేవరు

హత్య ఆధారాలను కప్పిపుచ్చితే క్రైస్తవ ప్రపంచం క్షమించదు

హత్య చేసిన కిల్లర్స్‌ను వదిలేసి న్యాయం కోసం పోరాడుతున్న పాస్టర్లను వేధిస్తున్నారు

హత్యను చేదించడానికి ఎంత దూరమైనా వెనకాడబోమంటున్న పాస్టర్లు : డాక్టర్ బరిగెల శివ




డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

నిజం నిలకడగా ప్రయాణిస్తుంటే అబద్ధం ఆకాశాన్ని చుట్టేస్తున్నట్టుగా పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య కేసులో కీలక పరిణామాలు సంతరించుకుంటున్నాయని డాక్టర్ బరిగెల శివ తీవ్ర మనోవేదనను వ్యక్తపరిచారు. ఇప్పటివరకు సమాజాన్ని తప్పుదోవ పట్టించి మద్యం సేవించి వాహనం నడపడం వల్ల యాక్సిడెంట్ జరిగినట్లుగా ఇటు సోషల్ మీడియా అటు ఎల్లో మీడియా తెలుగు రాష్ట్రాలను అక్రమ ప్రచారాల చివరి అంచుల్లో మునిగిలేపిందన్నారు. అక్రమంగా దుష్ప్రచారాలు

వివరాలు 2లో



## ఆర్బిఐ డిప్యూటీ గవర్నర్‌గా పూనమ్ గుప్తా నియామకం

వివరాలు 2లో

## తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర ఎండలు

3

## రాహుల్ ఆదేశాల మేరకు బిసి కులగణన

మా రాష్ట్రంలో ఆమోదించిన బిసి బిల్లును ఆమోదించండి

గుజరాత్‌లో అమలుచేయాలని మేం కోరడం లేదు

మా డిమాండ్‌కు మీరు మోకాలడ్డవద్దు

జంతరమంతర్ బిసి ధర్నాలో సిఎం రేవంత్ రెడ్డి


7



## ఉద్రిక్తంగా హెచ్‌సీయూ ప్రాంతాలు

విద్యార్థులను చితకబాదిన పోలీసులు

2





## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు సహకరించండి

పెట్టుబడులతో ముందుకు వస్తే అభివృద్ధి సాధ్యం

నూతన ఆవిష్కరణలకు ఎపి హబ్ కావాలి

పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలతో భేటీలో చంద్రబాబు

వివరాలు 7లో



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

కేంద్ర కమిటీ

పత్రికా ప్రకటన

తేది : 28.3.2025.

శాంతి చర్చల కమిటీకి, దేశ ప్రజలకు విజ్ఞప్తి.

## శాంతి చర్చలకు వస్తాం..

కేంద్రానికి మావోయిస్టుల లేఖ

వివరాలు 2లో

## ఎమ్మెల్సీగా నాగబాబు ప్రమాణం

అభినందించిన మంత్రి అచ్చన్నాయుడు

**అమరావతి,ఏప్రిల్ 2(జై భీమ్ న్యూస్):**

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు శాసన మండలి సభ్యునిగా బుధవారం శాసన మండలి చైర్మన్ శ్రీ మోషేన్ రాజు సమక్షంలో ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. గత మార్చి నెలలో జరిగిన శాసన సభ్యుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థిగా పోటీకి దిగిన నాగబాబు శాసన మండలి సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనలకు అనుగుణంగా బుధవారం శాసన మండలిలో ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నాగబాబుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు , శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ , ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు , నల్లమిల్లి రామకృష్ణారెడ్డి , ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ , మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయ భాను



తదితరులు శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం నాగబాబు మర్యాదపూర్వకంగా సిఎ చంద్రబాబును కలిశారు.

## ఇంటర్ కాలేజీలకుజూన్ 1 వరకు సెలవులు

సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తే కఠిన చర్యలు: బోర్డు

**హైదరాబాద్,ఏప్రిల్2(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి శుభవార్త చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ఇంటర్మీడియట్ కళాశాలలకు వేసవి సెలవులను ప్రకటించింది. ఈ సెలవులు మార్చి 30 నుంచి ప్రారంభమై జూన్ 1, 2025 వరకు కొనసాగుతాయి. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ బోర్డు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలలు ఈ షెడ్యూల్‌ను కచ్చితంగా పాటించాలని ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు వేసవి సెలవులను స్వీయ అధ్యయనం, నైపుణ్యాల అభివృద్ధి, ఇతర ప్రయోజనకరమైన కార్యకలాపాలకు వినియోగించుకోవాలని సూచించింది. జూన్ 2నుంచి తరగతులు మళ్లీ ప్రారంభమవుతాయని ఇంటర్ బోర్డు వెల్లడించింది. అలాగే, సెలవుల సమయంలో అనధికారికంగా తరగతులను నిర్వహించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

# ఆర్బిఐ డిప్యూటీ గవర్నర్‌గా పూనమ్ గుప్తా నియామకం

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

ప్రపంచ బ్యాంకు మాజీ ఆర్థికవేత్త పూనమ్ గుప్తాను డిప్యూటీ గవర్నర్‌గా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బుధవారం నియమించింది. గుప్తా ఈ పదవిలో మూడేళ్ల పాటు ఉంటారు. గుప్తా ప్రస్తుతం ఎన్.సి.ఏ.ఈ.ఆర్ (నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్) డైరెక్టర్ జనరల్‌గా పనిచేస్తున్నారు. గుప్తా ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలిలో సభ్యురాలు. దీంతోపాటు 16వ ఆర్థిక సంఘం సలహా మండలి కన్వీనర్‌గా పనిచేస్తున్నారు. పూనమ్ అమెరికాలోని మేరీల్యాండ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థిక శాస్త్రంలో పిహెచ్ డి , మాస్టర్స్ డిగ్రీలను పొందారు. అంతే కాకుండా ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి ఆర్థిక శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ సంపాదించారు. 1998లో అంతర్జాతీయ ఆర్థిక శాస్త్రంలో ఆమె డాక్టరేట్ పరిశోధనకు ఎగ్జిమ్ బ్యాంక్ అవార్డును కూడా అందుకున్నారు. ప్రస్తుతం, నలుగురు ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్‌లు ఉండగా, వారిలో పూనమ్ గుప్తా, స్వామినాథన్ జె, టి. రబీ శంకర్, ఎం రాజేశ్వర్ రావు కలరు.

# శాంతి చర్చలకు వస్తాం.. కేంద్రానికి మావోయిస్టుల లేఖ

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

మావోయిస్టులు ఒక్కసారిగా తమ స్వరం మార్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే మావోయిస్టులు తాజాగా శాంతి చర్చల అంశాన్ని తెరపైకి తెచ్చారు. కేంద్రంతో చర్చలకు తాము సిద్ధమని ఓ లేఖ విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ పేరుతో ఈ లేఖ విడుదలైంది. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ కేంద్రానికి ఒక లేఖను విడుదల చేశారు. నక్సల్ ప్రభావిత రాష్ట్రాలైన ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, తెలంగాణ, జార?ండ్, మహారాష్ట్రలలో తక్షణమే కేంద్ర బలగాలు కాల్పులను నిలిపివేయాలని సదరు లేఖలో కోరారు. తాము కూడా కాల్పుల విరమణను పాటించి శాంతి చర్చలకు సానుకూల వాతావరణాన్ని కల్పిస్తామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ముందుకొస్తే అందుకు తాము సిద్ధంగా ఉన్నామంటూ మావోయిస్టులు ఆ లేఖలో స్పష్టం చేశారు.

# ఉద్రిక్తంగా హెచ్‌సీయూ ప్రాంతాలు

## విద్యార్థులను చితకబాదిన పోలీసులు

హైదరాబాద్, ఏప్రిల్2(జై భీమ్ న్యూస్):

హెచ్‌సీయూ భూములను కాపాడుకోవడం కోసం రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగిస్తూనే ఉన్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇక బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టారు. క్యాంపస్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుధవారం ఉదయం హెచ్‌సీయూ క్యాంపస్‌లో ప్రొఫెసర్లు, విద్యార్థులు నిరసన చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. దొరికిన విద్యార్థులను దొరికినట్లు లాఠీలతో చితకబాదారు. పోలీసుల తీరుపై ప్రొఫెసర్లు విద్యార్థులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రేవంత్ సర్కార్‌కు వ్యతిరేకంగా నినదిస్తూ, పోలీస్ జులుం నశించాలని నినాదాలు చేశారు. దీంతో హెచ్‌సీయూ క్యాంపస్‌లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

# మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్

## సమయాన్ని పొడిగించిన యాజమాన్యం

హైదరాబాద్, ఏప్రిల్2(జై భీమ్ న్యూస్):

హైదరాబాద్ నగరవాసులకు మెట్రో సేవలు ఎంతో కీలకంగా మారాయి. ఎందుకంటే నగరంలో ఏ ప్రదేశానికి వెళ్లాలన్నా ట్రాఫిక్ సమస్య వల్ల చాలా సమయం పడుతుంది. అదే మెట్రోలో వెళితే.. నిమిషాల్లో వెళ్లవచ్చు. అందుకే చాలామంది మెట్రోలోనే ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో మెట్రో సేవల సమయాన్ని పొడిగించాలని ఎప్పటి నుంచే డిమాండ్ చేస్తున్నారు. మన భాగ్యనగరంలో తక్కువ కాలంలోనే పాపులర్‌గా మారిన మెట్రో రైలు సర్వీసులు విషయంలోనూ అనేక మంది ప్రయాణికులు రాత్రి 12 గంటల వరకు సేవలు సేవలు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు. ఎట్టకేలకు అది నెరవేరింది. ప్యాసింజర్లకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది హైదరాబాద్ మెట్రో. మెట్రో రైల్ సమయం పొడిగించారు. పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మెట్రో రైల్ సమయాన్ని పొడిగించారు హైదరాబాద్ మెట్రో అధికారులు. మారిన టైమింగ్స్ ప్రకారం.. ఇక మీదట సోమవారం నుంచి శుక్రవారం వరకు.. ఆయా టెర్మినల్ స్టేషన్స్ నుంచి ఉదయం 6 గంటలకు మొదటి మెట్రో రైలు ప్రారంభం అవుతుంది. అప్పటి నుంచి రాత్రి 11 గంటల 45 నిమిషాల దాకా రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. శనివారం నాడు ఆయా టెర్మినల్ మెట్రో స్టేషన్ నుంచి ఉదయం 6 గంటలకు తొలి మెట్రో స్టార్ట్ అవుతుంది. రాత్రి 11 గంటల వరకు రైళ్ల సేవలు అందుబాటులో ఉంటాయి. ఇక నుంచి ఆదివారం నాడు ఉదయం 7 గంటలకు ఆయా టెర్మినల్ స్టేషన్ నుంచి ఫస్ట్ మెట్రో రైలు మొదలవుతుంది. సండే కూడా రాత్రి 11 గంటల వరకే రైళ్ల రాకపోకలు ఉంటాయి.



# పాస్టర్ 'హత్య' కేసులో కొత్త మలుపు

మొదటి పేజీ తరువాయి



కొనసాగిస్తున్న సోషల్ మీడియా దారులను అరికట్టే క్రమంలో ఆంధ్ర పోలీస్ బాస్ ఐజి అశోక్ కుమార్ పోలీస్ బృందాన్ని రంగంలోకి దింపినట్లుగా విశ్వసనీయ సమాచారం అన్నారు. క్రియాశీలకంగా ఫేక్ వీడియోస్ తయారు చేస్తూ సోషల్ మీడియాలో ప్రచారాలు కొనసాగిస్తున్న ఫేక్ వీడియోస్ డైరెక్టర్ తో పాటు వాళ్ల బృందంపై కఠినమైన చర్యలు తీసుకునేందుకు పోలీసు యంత్రాంగం రంగం సిద్ధం చేస్తున్నట్లుగా సమాచారం అన్నారు. పాస్టర్ ఒంటిపై బలమైన గాయాలే క్రూరమైన హత్యను తలపిస్తున్నట్లుగా ఉందన్నారు. పాస్టర్ ను చంపేసి రక్తాన్ని బైక్ పై చల్లినట్లు పూసిన స్పెషల్ కిల్లర్స్ పైశాచిక ఆనందం పొందినట్లుగా స్పష్టంగా వెలుగుచూస్తుందన్నారు. అంతటి ప్రఖ్యాతి గాంచిన పాస్టర్ను నడిరోడ్డుపై తప్ప తాగి వాహనాలను నడుపుతున్న కిల్లర్లతో పోలుస్తూ రోజుకో వీడియోను కుట్ర దారులు సోషల్ మీడియాలోకి లాక్కోస్తు చనిపోయిన పాస్టర్ ను తప్పుడుగా చిత్రీకరించెందుకు తెగ ఆరాటపడుతున్నారన్నారు. హత్యను... హత్యగా నిరూపించకపోతే ఆంధ్ర కూటమి ప్రభుత్వం కలకాలం దోషిగా నింద మోయాల్సి వస్తుందన్నారు. విచారణ అధికారులు తప్పులకు పాల్పడినట్లయితే అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులో వేయబోయే కేసు ముందు దోషులవ్వక? తప్పదన్నారు. సమకాలిన సమాజ వ్యవస్థల్లో పాస్టర్ ప్రవీణ్ లాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారన్నారు. పాస్టర్ హత్య సంఘటన సంభవించక ముందే యాక్సిడెంట్ గా ప్రచారాలు కొనసాగించిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. క్రైస్తవ పాస్టర్లు క్రైస్తవ సహోదరులు పాస్టర్ హత్య పట్ల న్యాయం చేయాలని శాంతియుతమైన నిరసనలు ర్యాలీలతో వ్యక్తిగత భావాలను వ్యక్తపరుస్తుంటే కొంతమంది కుట్ర దారులు ప్రభుత్వం పేరు చెప్పుకొని పోలీస్ అధికారులను పాస్టర్లపైకి ఉసిగొలుపుతున్నారన్నారు. నిందితులను పట్టుకొని శిక్షించాల్సిన అధికారులు అక్రమదారుల మాటలకు గాను పాస్టర్లను ఇబ్బంది పెడుతున్నట్లు తెలుస్తుందన్నారు. అయినప్పటికీ ఇటు పాస్టర్లు అటు క్రైస్తవ సమాజం ఐజి అశోక్ కుమార్ నిర్వహిస్తున్న నిజాయితీ గలిగిన విచారణకు పూర్తిగా సహకరిస్తామంటూ తెలియజేశారన్నారు.

**సెల్ఫ్ యాక్సిడెంట్..**




సాధారణంగా ఏ వ్యక్తి ఐనా వాహనాలు నడుపుతున్నప్పుడు అదుపుతప్పి రోడ్డుపై పడినప్పుడు సుమారుగా వాహనంతో పాటు వ్యక్తి 15 నుండి 20 మీటర్ల వరకు రోడ్డుపై రాక్కుంటూ వెళ్లడం సాధారణంగా చూస్తామన్నారు. అలాంటిది సంఘటన జరిగిన ప్రదేశంలో జిల్లా ఎస్పీ పత్రికా సమావేశం పెట్టిన సందర్భంలో సీసీ కెమెరాలు పరిశీలిస్తూ చూపించినప్పుడు బైకు అదుపుతప్పి కింద పడిపోయినట్టు ఎలాంటి ఆనవాళ్లను పసిగట్టలేదన్నారు, గుర్తించబడలేదన్నారు.

**ఇన్సిడెంటల్ యాక్సిడెంట్..**


సాధారణంగా వాహనం నడుపుతున్న ఏ వ్యక్తికైనా ఎదురుగా వచ్చే వాహనం ఢీకొనడం వల్ల ప్రయాణిస్తున్న దారికి వ్యతిరేక దిశలో ఎగిరి పడుతూ చాలా దూరాన పడిపోయి వాహనం ఒకచోట వ్యక్తి ఒక చోట పడడం ఆనవాల్లుగా చూడగలమన్నారు. అదే క్రమంలో వాహనాన్ని ముందుకు నడుపుతున్నప్పుడు వెనుక భాగము నుండి వేరే వాహనం తాకినప్పుడు ముందు భాగంలో ఎగిరి పడుతూ వాహనం ఒకచోట వ్యక్తి ఒకచోట పడిపోయే ఆస్కారం ఉందన్నారు.అలాంటిది పాస్టర్ ప్రవీణ్ పగడాల నడుపుతున్న బైకు ఎక్కడ ఇతర వాహనాలకు ఢీకొట్టినట్టుగా గానీ వేరే వాహనాలు పాస్టర్ బైకును ఢీకొట్టినట్టుగాని కేసును విచారిస్తున్న పోలీస్ అధికారులు స్పష్టంగా పత్రిక సమావేశం నిర్వహించి సంఘటన జరిగిన ప్రాంతాన్ని క్షుణ్ణంగా వివరిస్తూ, విషధీకరిస్తూ ,సీసీ కెమెరాలు చూపిస్తూ ఇప్పటికే నిజాలను బయటపెట్టి సమాజానికి తెలిపారన్నారు.

**పాస్టర్ "దీ" ముమ్మాటికి హత్యే..**

కేసు దర్యాప్తులో భాగంగా అన్ని కోణాలను పరిశీలిస్తున్న విచారణ అధికారులు పాస్టర్ ప్రవీణ్ పగడాల కిడ్నాప్ జరిగిన విధానాన్ని పరిగణలోకి తీసుకుంటున్నట్లు సమాచారం. హత్య జరిగిన సంఘటన స్థలంలో మొదట అనుమానాస్పద మృతిగా పరిగణలోనికి తీసుకున్నప్పటికీ సంఘటన స్థలంలో పాస్టర్ పార్థివదేహంపై బలమైన గాయాలతో పాటు వాహనంపై రక్తాన్ని చల్లినట్లుగా ఉండటాన్ని గుర్తించడంతోపాటు కర్రలతో విపరీతంగా కొట్టి చంపినట్లు ఆనవాళ్లను తీసుకున్నారన్నారు. అన్నిటికి మించి ప్రధానంగా మొదట విచక్షణ రహితంగా కొట్టి చంపి డెడ్ బాడీపై వాహనాన్ని పడుకోబెట్టి దుండగులు, కిల్లర్స్, పారిపోయినట్లుగా స్పష్టమైన ఆనవాళ్లను సంఘటన స్థలంలో వీక్షించగలమన్నారు. కేసు విచారణ లక్ష్యచ్చెదనలో భాగంగా సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న తాగుబోతు కిల్లర్ వీడియోలను పోలీసులు చాలా తీవ్రంగా పరిగణలోకి తీసుకుంటూ ఎవరెవరు వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారో పసిగడుతున్నారన్నారు. అన్నింటికి మించి బ్రాండ్ షాపులో మందు కొనుగోలు చేస్తున్న క్రిమినల్ ,కిల్లర్ పాస్టర్ వేషధారణలో మందు కొనుగోలు చేసినట్లు డూప్లికేట్ తనాన్ని ప్రదర్శిస్తూ మొదటి సెల్ఫోన్ ద్వారా ఫోన్ పే డబ్బులు చెల్లిస్తూ సడన్గా జేబులోకెళ్లి రెండవ ఫోను బయటకు తీసి ఆపరేట్ చేసినట్లుగా బ్రాందీ షాప్ సీసీ కెమెరాల్లో క్లియర్ గా రికార్డయిందన్నారు.దీనికి ముందు హత్య జరిగిన సంఘటనలో పోలీసు అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు గాని కేవలం ఒకటే ఫోనును అదుపులోనికి తీసుకున్నట్లుగా కుండబద్దలు కొట్టేశారు. అలాంటప్పుడు బ్రాండ్ షాపులో మందు కొనుగోలు చేస్తున్న క్రిమినల్ దగ్గర రెండు ఫోన్లు ఎందుకు ఉన్నాయని ప్రశ్నిస్తున్నారు. స్పష్టంగా మాస్క్ తీసిన ఫేస్ తో మీసాలతో ఉండడమే కాకుండా హెల్మెట్ పై జావా లేకుండా తప్పుడు హెల్మెట్ ను ధరించడం.... కిల్లర్ ధరించిన టీ షర్ట్ చేతి రిస్ట్ వద్ద టీషర్ట్ కింది భాగం పట్టితో ఉండడం అట్టిది ప్రవీణ్ పగడాల టీ షర్టుకు వ్యతిరేకంగా ఉండడం విశేషం అన్నారు. వీటన్నిటిని మించి పాస్టర్ ప్రవీణ్ పగడాల ఫోను కిల్లర్ దగ్గర ఎందుకు ఉందంటూ భయంకరమైన ఆధారాలను విచారణ అధికారులు ముందుకు తీసుకొచ్చారు. దీన్ని బట్టి చూస్తే పక్కా ప్లాన్ తో స్కెచ్ వేసి కిడ్నాప్ చేసి కిరాతకంగా కొట్టి చంపి మర్డర్ సీనున క్రియేట్ చేసి శవం మీద బైక్ పెట్టి ఘోరంగా హతమార్చినట్లు క్రిమినల్స్ కదలికలు తెలుపుతున్నాయన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాలను అనునిత్యం వెంబడిస్తున్న కారులో అంతకుముందే చంపి డిక్కీలో వేసుకుని డూప్లికేట్ కిల్లర్స్ గంటకొకరు మారుతూ బుల్లెట్ వాహనాన్ని మందు తాగి నడిపినట్లుగా సినీ ఫక్కీలో సీన్ క్రియేట్ చేశారన్నారు?. మొదటి రెండు రోజులు ఎక్కడా కనిపించని క్రిమినల్ సీన్స్ అన్ని పాస్టర్ చనిపోగానే దొంగ వెధవలు అంతా ఏకమై చనిపోయిన వ్యక్తిపై తాగి బైక్ నడపడంటూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు.

ఇదంతా ఒకటైతే పాస్టర్ కేసులో విచారిస్తున్న ఉన్నతమైన పోలీస్ అధికారి ఐజి అశోక్ కుమార్ సోషల్ మీడియాలో అక్రమంగా ట్రోల్ అవుతున్న అసత్యపు వీడియోస్ ను విచారణలో భాగంగా పరిగణలోనికి తీసుకోబోమని స్పష్టం చేశారన్నారు. పైగా తప్పుడు ప్రచారాలను ట్రోల్ చేస్తున్న సోషల్ మీడియా అక్రమ దారులపై కఠినమైన చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించారన్నారు. ఏది ఏమైనా ఒక కిల్లర్ బ్రాండ్ షాపుకుపోయి మందు బాటిల్ కొనుగోలు చేస్తూ పాస్టర్ ఫోనును ఆపరేట్ చేస్తున్నట్లు నటించి జేబులోకి వెళ్లి రెండవ ఫోన్ తీయడం హత్య కేసులో కీలకంగా మారబోతుందంటూ సూచించారు. ప్రధాన కిల్లర్గా బ్రాండ్ షాపులో ముందుకొన్న వ్యక్తి మారబోతున్నట్లు సమాచారం. నిజాయితీగా విచారణలో భాగంగా పోలీస్ అధికారులు బ్రాండ్ షాపును పరిశీలించి అందులోనికి వెళ్లి బయటకు వచ్చిన కిల్లర్ ను పట్టుకొని క్షేత్రస్థాయిలో విచారించినట్లయితే హత్యకు సంబంధించిన ఆధారాలు పుట్టగొడుగులా పుట్టుకొస్తూ బాహ్య ప్రపంచానికి తెలుస్తాయన్నారు. హత్య జరిగిన సంఘటనలో పాస్టర్ ప్రవీణ్ పగడాల చేతి వేళ్లకు ఉన్నటువంటి ప్లాటినంనకు సంబంధించిన వజ్రాలకు సంబంధించిన రెండు ఉంగరాలను తొంగిలించినట్లు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. అన్నిటికన్నా ప్రధానంగా పాస్టర్ ప్రవీణ్ పగడాల మొబైల్ ఎక్కడ ఆఫ్ చేయబడినది ఎక్కడ ఆన్ చేయబడినదో కేసు విచారణలో కీలకంగా మారబోతుందన్నారు. హత్య చేసిన క్రిమినల్స్ దానితోపాటు కోట్ల రూపాయల డబ్బులు ఇతర రాష్ట్రాలకు పాస్టర్ మొబైల్ ఆధారంగా తర్జుమా చేసుకున్నట్లు తెలుస్తున్నప్పటికీ పూర్తి వివరాలను పోలీస్ అధికారులు బయట పెట్టాల్సి ఉందన్నారు.

యాక్సిడెంట్ అనవాళ్ళు మచ్చుకు లేకపోగా హత్య ఆధారాలు మాత్రం లెక్కలేనన్ని కండ్ల ముందు కనిపిస్తున్నాయన్నారు పాస్టర్ ప్రవీణ్ పగడాలను హత్య కేసులో స్పెషల్ కిల్లర్స్ పాత్ర ఉందంటూ దానికి నిదర్శనంగా బ్రాండ్ షాపులో మందు కొన్న కిల్లరే సాక్ష్యం అన్నారు. వైన్స్‌లో మందుకోన్న కిల్లర్ దగ్గర రెండు ఫోన్లు ఎవరివో వాటిని పోలీసు అధికారులు తక్షణమే స్వాధీనం చేసుకోవాలన్నారు. ఐజి అశోక్ కుమార్ విచారణ ఆదర్శంగా నిలవబోతుందా!అంటూ ఇప్పటివరకు జరిగిన విచారణలో ఐజి నిజాయితీని కనపరిచిన తీరు స్పష్టం చేస్తుందన్నారు. ప్రఖ్యాతిగాంచిన వ్యక్తిని పగబట్టి చంపిన క్రిమినల్స్‌ను పోలీస్ అధికారులు త్వరలో పట్టుకొని కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు.










# సంపాదకీయం

## కాంగ్రెస్ తీరుమార్చుకోవాలి !

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పయనం అగమ్యగోచరంగా ఉంది. ముఖ్యంగా ఎపిలో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారయ్యింది. అక్కడ ఎవరు వచ్చినా ఆ పార్టీ బతికి బట్టకట్టడం కష్టం. గత ఎన్నికలకు ముందు షర్మిల పగ్గాలు చేపట్టినా పెద్దగా లాభం లేకుండా పోయింది. చివరకు ఆమె కూడా గెలవలేదు. వైఎస్ వారసత్వాన్ని అందిపుచ్చుకోవడంలో జగన్ సఫలమైనా..పాలనలో విఫలం అయ్యారు. స్వార్థపూరిత రాజకీయాలు జగన్ పతనాన్ని శాసించాయి. ఇప్పుడు షర్మిల పోరాటం వల్ల జగన్‌కు నష్టం జరగిందే తప్ప కాంగ్రెస్‌కు లబ్ది చేకూరలేదు. తెలంగాణలో బిజెపికి దక్కాల్సిన అధికారం అనూహ్యంగా కాంగ్రెస్‌కు దక్కింది. రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక చేస్తున్న కార్యక్రమాలు కొంతమేరే ఫలితం ఇచ్చినా, సమర్థ నేతగా రుజువు చేసుకోలేక పోతున్నారు. బహునాయకత్వం, ప్రతిదానికీ హైకామండ్ ముందు మోకరిల్లాల్సి రావడం వంటి కారణాల వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో పలచనవుతోంది. మంత్రులతంతా ఎవరికివారు యమునా తీరే అన్నట్లుగా ఉంటున్నారు. తమ శాఖల పరిధిలోని కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయలేక పోతున్నారు. దేవాయదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖకు ఈ రెండు శాఖల్లో ఏం జరుగుతుందో తెలియడం లేదు. అడవుల పెంపకం లేదు. కోతులు గ్రామాలను పట్టిపీడిస్తున్నా పట్టించుకోవడం లేదు. దేవాలయ భూముల చెరను విడిపించలేకపోతున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలకే పరిమితం అయ్యారు. ఎక్కడా రోడ్ల అభివృద్ది జరగడం లేదు. రాజధాని హైదరాబాద్ అంతర్గత రోడ్లు ఏడాది దాటినా అభివృద్ధిక నోచలేదు. గ్రామాల్లో నిధులు విడుదల కాకపోవడంతో పనులు పడకేశాయి. ఇలా ఒక్కోమంత్రి తీరు ఒక్కోలా ఉంది. శాఖల్లో పనులు సక్రమంగా సాగడం లేదు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే ప్రజలను పట్టించుకోదు.. ప్రతిపక్షంలో ఉంటే విపక్షంగా గట్టి పాత్ర నిర్వహించదు. అధికారం కోసం వెంపర్లాడడం తప్ప అణగిమణిగి ఉండాలన్న ఆకాంక్ష కానరాదు. పార్టీని బలోపేతం చేయడం కోసం ఎవరూ పాటుపడరు. పాటుపడేందుకు ఎవరైనా ముందుకు వస్తే కాళ్లు లాగేస్తుంటారు. అధికారం వస్తే పదవుల కోసం పాకులాడుతారు. అధికారం లేకుంటే కీచులాటతో పార్టీని భ్రష్టు పట్టిస్తుంటారు. మొత్తంగా కాంగ్రెస్‌లో ఒకరిపై ఒకరికి విశ్వాసం ఉండదు. నాయకత్వాన్ని సహించే లక్షణం లేదు. నాయకుడు ఎవరైనా కాళ్ళల్లో కట్టెలు పెట్టడం అలవాటు. అలా పార్టీకిచేటు జరుగుతున్నా పట్టించుకోరు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్‌లో ఇదే ధోరణి కనిపిస్తోంది. బిఆర్ఎస్, బిజెపిలు చేస్తున్న విమర్శలను సమర్థంగా తిప్పికొట్టలేక పోతున్నారు. హైదరాబాద్ భూముల విషయంలో వీరి వాదన పేలవంగా ఉంది. నిజానికి భూమిని కోర్టులో పోరాడి దక్కించుకుంటే దానిని రక్షించాలి తప్ప ఆమ్మరాదు. సన్నబియ్య, పెన్షన్ల పేరుతో దుబారా చేసే బదులు దుబారాకు కళ్లెం వేయాలి.ప్రస్తుత కాంగ్రెస్ నేతలు ఎవరికి వారే అధికార కూటమిని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇది నిజంగా ఆత్మహత్య సదృశ్యమే. ఇలా జాతీయ స్థాయిలోనూ కనిపిస్తాయి. అధికారంలో ఉంటే కళ్లు నెత్తికెక్కుతాయి. పార్టీలో ఎవరైనా పెత్తనం చెలాయిస్తారని భావిస్తే అలాంటి వారిని అసలు చేరకుండా అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుంటారు. పార్టీపరంగా రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉంటారే తప్ప పరిష్కారనికి ముందుకు రారు. జాతీయస్థాయిలో అయినా.. రాష్ట్రస్థాయిలో అయినా ఇదే పరిస్థితి ఉంటుంది. తాజాగా తెలంగాణలో జరుగుతున్న పరిస్థితులు కూడా ఇందుకు భిన్నం కాదు. రేవంత సిఎంగా ముందుకు నడుస్తున్న వేళ..పటిష్ట నిర్ణయాలపై చర్చించడం లేదు. సమస్యలను చర్చించి పరిష్కరించే చర్యలు కానరావడం లేదు. ఉమ్మడిగా పినచేయడం లేదు. కేవలం రేవంత్ మాత్రమే అందరినీ కలుపుకుని పోయేలా ఉంటున్నారు. పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా పెద్దగా పార్టీని గాడిలో పెట్టే ప్రయత్నాలు చేయడం లేదు. పార్టీ పరువు పోయినా, ఉన్న వారు బయటకు పోతున్నా.. ఉన్నవారు మాత్రం బింకాన్ని వదలకుండా తమకోసం పోరాడుతారు. తెలంగాణలోని పలువురు కాంగ్రెస్ నేతలకు కూడా ఈ జాడ్యం పట్టుకుంది. పార్టీలో వ్యతిరేకంగా పనిచేయడం పట్ల కాంగ్రెస్ అధిష్ఠానం సీరియ్‌సగా పరిగణించి..రేవంత్ రెడ్డికి పూర్తి అధికారం ఇచ్చి నడిపించడం లేదు. ఎందుకంటే రాజకీయాలు చేయడం అక్కడే మొదల వుతోంది. అధిష్టానం కర్నాటక, తెలంగాణలను పిండేస్తోందని ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్ భూముల అమ్మకం వెనకా ఒత్తిళ్లు ఉన్నాయని అంటున్నారు. కేంద్రంలో బీజేపీ బలహీన పడితే, ఆ పరిస్థితి ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే లాభిస్తుంది. కొన్ని రాష్ట్రాలలో మాత్రమే బీజేపీ, కాంగ్రెస్ ఎదురెదురు నిలిచి ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో బీజేపీ బలహీన పడితే కాంగ్రెస్ కొంత లబ్ధి పొందవచ్చు. బీజేపీ ఎంత బలహీనపడినా, కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని సంతరించుకోవడం అనుమానమే. అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బీజేపీకి, కాంగ్రెస్÷-కు సవాలుగా ఉన్నాయి. తమ రాష్ట్రాలలో బీజేపీని, కాంగ్రెస్‌ను ఓడించిన ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. ఈ క్రమంలో అధికారంలో కొనసాగుతున్న తెలంగాణ కాంగ్రెస్ గత బిఆర్ఎస్ పాలనకు భిన్నంగా నడుచుకోవాలి. మాటలు, పదేపదే విమర్శలు కట్టిపెట్టి ప్రజల కోం అంతా కలసి పనిచేయాలి. హైదరాబాద్ భూముల వివాదాన్ని పక్కన పెట్టాలి. వాటిని అమ్మాలన్న ఆలోచనను పక్కకు పెట్టాలి. అందుకు ప్రత్యమ్నాయంగా ఉచిత పథకాలకు కోతలు పెట్టాలి. అప్పుడే పార్టీకి ఆదరణ పెరుగుతుంది. పార్టీని, ప్రభుత్వాన్ని ఇలాగే కొనసాగిస్తే కాంగ్రెస్ గత చరిత్ర పునరావృతం కాగలదు.

## 2న ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినోత్సవం

విజయవాడ,ఏప్రిల్2(జై భీమ్ న్యూస్): ప్రతి సంవత్సరం ఏప్రిల్ 2 వ తేదీన ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. 2008 నుంచి దీనిని ఆచరిస్తున్నారు. ఆటిజమ్ పై 18 డిసెంబర్ 2007 న ఆమోదించిన ఒక తీర్మానం ద్వారా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినోత్సవాన్ని నిర్వహించడం ప్రారంభించింది. ఈ వ్యాధితో బాధపడే పెద్దలు,ప్రత్యేక అవసరాలు గల పిల్లల జీవితాలను మెరుగుపరచి, వారికి తోడ్పాటును అందించడం కోసం ఈ తీర్మానాన్ని ఆమోదించారు. ఆటిజమ్ అంటే.. కొందరు పిల్లలు ఎవరితోనూ కలవకపోవటం, ఒంటరిగా ఉండటానికే ఇష్టపడుతుండటం, సరిగా మాట్లాడలేకపోతుండటం వంటి భిన్న లక్షణాలను కలిగి ఉంటే వారికి ఆటిజమ్ ఉన్నట్టు. ఆటిజమ్ భిన్న విభాగాలకు విస్తరించిన ఎదుగల సమస్య. దీన్నే పర్వేసివ్ డెవలప్‌మెంటల్ డిజార్డర్స్ అంటారు. వీరందరిలోనూ కొన్ని రకాల లక్షణాలు ప్రత్యేకంగా కనబడతాయి. కొన్ని అంశాల్లో ఎదుగుదల అస్తవ్యస్త మవుతుంది.గుర్తించేదెలా. మరీ చిన్నవయసులో.. అకారణంగా నిరంతరంగా ఏడ్వటం గంటల తరబడి స్తబ్దుగా ఉండటం.. తల్లి దగ్గరకు తీసుకుంటున్నా పెద్దగా స్పందించకపోవటం.. పరిచిత వ్యక్తులను చూడగానే నవ్వక పోవటం? తల్లిదండ్రులు రమ్మని చేతులు చాచగానే ఉత్సాహంగా ముందుకు రావాల్సిన పిల్లల్లో అలాంటి స్పందనలేవీ కనిపించకపోవటంకాస్త పెద్దవయసులో..? మిగతా పిల్లలతో కలవకపోవటం పిలిస్తే పలకకపోతుండటం.. పెరిగే కొద్దీ ఒంటరిగా ఉండటానికే ఎక్కువగా ఇష్టపడుతుండటం..మనుషుల కంటే బొమ్మలు, వస్తువుల పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండటం ఎవరైనా పలకరించినా వెంటనే సమాధానం ఇవ్వకపోవటం? కళ్లలో కళ్లు పెట్టి చూడకపోతుండటం.. ముఖంలో భావోద్వేగాలేవీ చూపించకపోతుండటం స్పీచ్ థెరపీ, లాంగ్వేజ్ స్టిమ్యులేషన్:? ఒక పద్ధతి ప్రకారం ఉదయం నుంచి రాత్రి వరకూ పిల్లలతో మాట్లాడుతుండటం, సంభాషణా సామర్థ్యం పెరిగేలా చూడటం అవసరం. దీనికి స్పీచ్ థెరపీ దోహదం చేస్తుంది. కళ్లలో కళ్లు పెట్టి చూడటాన్ని అలవాటు చేసేందుకు శిక్షణ, అలాగే మలమూత్ర విసర్జన కోసం టాయ్ లెట్ ట్రైనింగ్ వంటివన్నీ పద్ధతి ప్రకారం నేర్పిస్తారు. క్రమేపీ స్థాయులను పెంచుకుంటూ వెళతారు. దీంతో మెదడులో లోపం క్రమేపీ సర్దుకుంటుంటుంది.

# తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర ఎండలు

**క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు**



**హైదరాబాద్,ఏప్రిల్2(జై భీమ్ న్యూస్):**

వారంరోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతూనే ఉన్నాయి. అక్కడక్కడా వాతావరణంలో మార్పులు కనిపిస్తున్నా ఇప్పటికే అనేక చోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరువగా ఉంటోంది. వాతావరణశాఖ హెచ్చరికలు మరింత భయపెడు తున్నాయి. ఏపీ, తెలంగాణలో సూర్యుడి విశ్వరూపంతో పలు ప్రాంతాలకు హెచ్చరికలు జారీ చేశారు. ఉష్ణోగ్రతలు మరింత పెరుగు తాయని ఐఎండీ అంచనా వేసింది. మరి ఏప్రిల్ మొదటి రోజునే ఇలా ఉంటే మున్ముందు పరిస్థితి ఎలాగుంటుందన్న ఆందోళన కలుగుతోంది. ఇదే ఇప్పుడు తీవ్ర భయాందోళనలు రేపుతోంది. ఎందుకంటే ఏప్రిల్, మే రెండు నెలలు తీవ్రంగా ఉండనున్నాయి. తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ డేంజర్ వార్నింగ్ ఇచ్చింది. రోజు రోజుకీ తెలుగు రాష్ట్రాల్లో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఉదయం ఏడు గంటలకే చెంప చెళ్లుమనిపిస్తూ 8 గంటలకల్లా చుక్కలు చూపిస్తున్నాడు. సెగలు కక్కుతోన్న సూరీడు, పది గంటలకు నడినెత్తిన మంట పెట్టినట్టు పొగలు సెగలు రేపుతున్నాడు. వారం రోజులుగా ఏపీ, తెలంగాణలో ఎక్కడచూసినా ఇదే పరిస్థితి. పలు ప్రాంతాల్లో ఉదయం 11గంటలకే రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నా యంటే సూర్యుడి విశ్వరూపం అర్థంచేసుకోవచ్చు. పైగా రాబోయే మూడు రోజుల్లో ఎండలు మరింత తీవ్రంగా ఉంటాయంటూ వాతావరణశాఖ హెచ్చరించింది. అప్రమత్తంగా ఉండాలంటూ అలర్ట్ జారీ చేసింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో మధ్యాహ్నం ఇళ్ల నుంచి బయటికి రావడానికి జంకుతున్నారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలకు తోడు, వడగాల్పులు కూడా ఊహించని స్థాయిలో ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఏప్రిల్ సెకండ్ వీక్ తర్వాత నిప్పుల కుంపటేనని హెచ్చరిస్తోంది. రాత్రుళ్లు సైతం గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కూలర్లు, ఎసిల మోతలు వినిపిస్తున్నాయి. సాధారణం కంటే 2,3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే ఇక రానున్న రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. రాత్రిపూట కూడా ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. ఇరు రాష్ట్రాల్లో వడగాల్పులు ప్రభావం ఉంటుందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాల్లో క్రమంగా ఉష్ణోగ్రతల పెరుగుదల కనినిస్తోంది. తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మంచినీరు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని.. ఎక్కువగా కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటివి తాగాలని చెబుతున్నారు. డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని పేర్కొంటున్నారు.

## దయచేసి ఆ భూములను కాపాడండి

**సిఎం రేవంత్‌కు రేణూదేశాయ్ వినతి**

**హైదరాబాద్,ఏప్రిల్2(జై భీమ్ న్యూస్):**

కేంద్రీయ విశ్వవిద్యాలయం సమీపంలోని 400 ఎకరాల భూములపై హెచ్‌సీయూ, తెలంగాణ ప్రభుత్వం మధ్య వివాదం రోజు రోజుకు ముదురుతోంది. ఆ భూముల్లో ఎన్నో వన్యప్రాణులు జీవిస్తున్నాయి. అక్కడి భూమిలోని చెట్ల నరికివేతను ఆపాలని విద్యార్థులు గత కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్నారు. అలాగే మరోవైపు జంతువులు, పర్యవరణానికి ప్రమాదం తేవద్దంటూ పలువురు టాలీవుడ్ సెలబ్రెటీ-లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులకు మద్దతు తెలుపుతూ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ లు చేస్తున్నారు. తాజాగా ఈ వివాదంపై సినీనటి రేణుదేశాయ్ స్పందిస్తూ ’ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వకంగా చేస్తున్న ఓ విన్నపం. నాకు రెండు రోజుల క్రితం ఐఈ÷ఖ భూముల వ్యవహారం గురించి తెలిసింది. అందుకు సంబంధించి కొన్ని విషయాలు కనుకున్నాను. రేవంత్ రెడ్డి గారు మీకు ఒక తల్లిగా రిక్వెస్ట్ చేస్తున్నాను, నాకు ఇప్పుడు 44సంవత్సరాలు రేపో మాపో చనిపోతాను. కానీ నా పిల్లలు అలాగే మన అందరి పిల్లలకు ఆక్సిజన్ అలాగే త్రాగునీరు కావాలి. అవును మాకు అభివృద్ధి కూడా కావలి, మాకు ఐటి పార్క్, భారీ భవనాలు, వరల్డ్ క్లాస్ సదుపాయాలు కావాలి. కానీ ఈ 400 ఎకరాల ప్రకృతిని, ఫారెస్ట్ ను ధ్వసం చేయకుండా ఆపడానికి మీకు ఏదైనా అవకాశం ఉంటే వెంటనే ఆపేయండి. మీరు పరిపాలిస్తున్నఈ రాష్ట్ర సిటిజన్‌గా అడుగుతున్న ఎదో ఒకటి చేయండి. మన దగ్గర ఎన్నో ఇతర భూములు ఉన్నాయి. మీరందరు నాకంటే ఏంతో సీనియార్స్. మీకు నాకంటే ఏంతో అనుభవం ఉంది. ఒక తల్లిగా రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇందులో నా స్వార్థం లేదు. ప్లీజ్ ఒకసారి ఆలోచించండి. గతంలో జరిగిన అబివృద్ధి వలనే ఈ రోజు మనం ఇక్కడ ఉన్నాం. కానీ ఆ 400 ఎకరాలు దయచేసి వదిలేయండి. ఒక తల్లిగా అభ్యర్థిస్తున్నాను సదరు అధికారులు ఈ విషయంలో మరోసారి ఆలోచించండి. ఈ నిర్ణయాన్నివెనక్కి తీసుకుంటే మీకు ఎప్పటికీ రుణపడి ఉంటాను’ అని విన్నవిస్తూ రేణుదేశాయ్ వీడియో రిలీజ్ చేసారు.

## తెలంగాణలో ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

**ఏప్రిల్ 30 వరకు పెంచుతే ఆదేశాలు**

**హైదరాబాద్,ఏప్రిల్2(జై భీమ్ న్యూస్):**


తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును ఈ మాసాంతానికి అంటే.. ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచుతూ ప్రభుత్వం బుధవారం ఆదేశించింది. ఈ గడువు మార్చి 31వ తేదీతో పూర్తయింది. కానీ ఈ గడువును పెంచుతూ పురపాలక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇక ఏప్రిల్ 30వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్‌కు 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు ఈ ఎల్ఆర్ఎస్ పక్రియ ద్వారా ఇప్పటికే లే అవుట్లను క్రమబద్ధీకరణ చేసింది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా రూ. 1000 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు సమాచారం. అలాగే ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీ-ల పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 15.27 లక్షలు వచ్చాయి. వాటిలో 15,894 దరఖాస్తులను ప్రభుత్వాధి కారులు తిరస్కరించారు. ఇక ప్రాసెస్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 6. 87లక్షలు కాగా.. ఎల్ఆర్ఎస్ ఫీజు రూ. 8.65 లక్షలు పెండింగ్‌లో ఉంది. వీటితో పాటు- ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు 2.6 లక్షలు కాగా.. వాటికి సంబంధించి ప్రోసీడింగ్ ఇచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 58, 032 ఉన్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇక ఈ ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును పెంచడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే.. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ వివరాలను వెబ్‌సైట్ పోర్టల్‌లో పొందు పరిచింది. అయితే అందులోని ప్రభుత్వ ధరలకు.. బయట మార్కెట్ విలువకు పూర్తి వాస్తవ విరుద్దంగా ఉంది. అలాగే ఎల్ఆర్ఎస్ కోసం ప్రభుత్వం ఫోన్ నెంబర్‌ను ప్రజలకు అందుబాటు-లోకి తీసుకు వచ్చింది. ఆ నెంబర్ సైతం సక్రమంగా పని చేయడం లేదంటూ ప్రజల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. అలాగే వెబ్ సైట్ పోర్టల్‌లోని అంశాలపై ప్రభుత్వం దృష్టికి ప్రజలు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అదీకాక ఎల్ఆర్ఎస్ గడవు సమీపిస్తున్నా.. ప్రభుత్వం ఎటు- వంటి చర్యలు తీసుకోలేదంటూ పలువురు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వెళ్లింది. అలాంటి వేళ.. ఎల్ఆర్ఎస్ ఫీజు గడువును మరో నెల రోజులు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసింది.

## ఔదార్యంలో రతన్ టాటా టాప్

**ఆస్తిని అందరికి పంచిన తీరు అభినందనీయం**

**వీలునామాలో ప్రకటించిన తీరుపై సర్వత్రా చర్చ**

**న్యూఢిల్లీ,ఏప్రిల్2(జై భీమ్ న్యూస్):**



భారత దేశం ఉన్నంత కాలం రతన్ టాటా పేరు చిరస్మరణీయంగా ఉంటుంది. అంతటి సేవా గుణానికి ప్రతీక ఆయన అని వేరుగా చెప్పనక్కరలేదు. బతికుండగానే దేశం కోసం ఎన్నో త్యాగాలను చేశారు. ఎంతో సేవ చేశారు. దేశం పారిశ్రామికంగా వృద్ధి చెందేందుకు అనేక చర్యలు తీసుకున్న పారిశ్రామికవేత్తగా పేరు గడించారు. గతేడాది చనిపోయిన రతన్ టాటా ఔదార్యం మరోసారి వెల్లడైంది. తన వీలునామాలో రూ. 3800 కోట్ల ఆస్తిని దాతృత్వానికి ఇచ్చారు. ఆస్తుల్లో సింహభాగాన్ని ఛారిటీలకు కేటాయించారు. మిగిలిన దానిని కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉద్యోగులు, జంతువుకు చెందేలా వీలునామా రాశారు. రతన్ టాటాకు రూ. 10 వేల కోట్ల ఆస్తులు ఉండగా, రూ. 3800 కోట్లను దానధర్మాలకే వినియోగించారు. రతన్ టాటా గతేడాది అక్టోబర్ 9 మరణించారు. ఆయన వీలునామా తాజాగా వెలుగులోకి వచ్చింది. తన ఆస్తిలో చాలా ఎక్కువ భాగాన్ని రతన్ టాటా ఎండోమెంట్ ఫౌండేషన్, రతన్ టాటా ఎండోమెంట్ ట్రస్ట్‌లకు కేటాయించారు. షేర్లు, ఇతర పెట్టుబడులు, ఆస్తులు దాతృత్వానికే చెందుతాయని వీలునామాలో పేర్కొన్నారు. బ్యాంకుల్లో ఫిక్స్డ్ డిపాజిట్లు-, స్టాక్స్ మొత్తం రూ. 800 కోట్లలో మూడోవంతును తన సవతి తల్లి కుమార్తెలైన షరీన్ జేజీబాయి, డియాన్నా జేజీబాయికి రాశారు. రూ. 800 కోట్లలో మూడో వంతును టాటా మాజీ ఉద్యోగి, అత్యంత ఆప్తుడైన మోహిని ఎం దత్తాకు ఇచ్చారు.తన ప్రాణ స్నేహితుడైన మోహ్లీ మిస్త్రీక్రి అలీబాగ్‌లో ఇంటిని, మూడు తుపాకులను ఇచ్చారు. తన పెంపుడు జంతువుల కోసం ఆయన రూ. 12 లక్షలు కేటాయించారు. తన వద్ద ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్‌గా పనిచేసిన శంతను నాయుడికి ఇచ్చిన ఎడ్యుకేషన్ లోన్‌ని మాఫీ చేశారు. పొరుగింటి వ్యక్తి జేక్ మాలైట్ కు ఇచ్చిన వడ్డీ లేని రుణాన్ని మాఫీ చేశారు. ఇదిలా ఉంటే తన వద్ద పనిచేసని వంటవాడిని కూడా రతన్ టాటా మరిచిపోలేదు. తనకు ఎప్పటి నుంచో వండిపెడుతున్న కుక్ రజన్ షాకు రూ. 1 కోటి ఇచ్చాడు. ఇంటి పనులు చేసే సుబ్బయ్యకు రూ. 66 లక్షలు, సెక్రటరీ డెల్నాజ్‌కి రూ. 10 లక్షలు ఇవ్వాలని వీలునామాలో పేర్కొన్నాడు. ఇప్పుడా వీలునామపై సర్వత్రా చర్చించుకుంటున్నారు. ఆయన ఔదార్యాన్ని శ్లాఘిస్తున్నారు.

## ఎపి అభివృద్ధికి కట్టుబడి ఉన్న బిజెపి

**ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన సోము వీర్రాజు**

**అమరావతి,ఏప్రిల్2(జై భీమ్ న్యూస్):**

టీడీపీ - జనసేన - బీజేపీ ఒకే ఆలోచనతో ఉన్నాయని, అది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అని భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు. అన్నారు. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన ఆయన.. శాసన మండలిలో ప్రమాణ స్వీకారం చేశారు.. సోము వీర్రాజు చేతమండలి చైర్మన్ మోషేన్ రాజు ప్రమాణం చేయించారు. అలాగే ఇతర ఎమ్మెల్సీలు కూడా ప్రమాణం చేశారు. వీరికి మండలి నిబంధనలకు సంబంధించిన పుస్తకాలను అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన సోము వీర్రాజు.. కీలక వ్యాఖ్యలు చేశారు.. ఏపీ ముఖచిత్రాన్ని అభివృద్ధి రూపంలో మార్చాలని సీఎం చంద్రబాబు సంకల్పంతో ఉన్నారని తెలిపారు.. అమరావతిలో రాజధాని అభివృద్ధి చేస్తున్నారు.. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధికి కేంద్ర సహకారం కూడా ఉంటు-దన్నారు.. ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాద్ లాంటి నగరం నిర్మాణం జరుగుతోంది.. ప్రధాని నరేంద్ర మోడీ అన్ని రకాలుగా సహకరిస్తున్నారని వెల్లడించారు. అన్ని అంశాల్లో ఏపీకి సహాయం అందుతోంది.. స్వర్ణాంధ్ర ఏర్పాటు లక్ష్యంగా కూటమి ముందుకు వెళ్తోందన్నారు.. ఇక, టీడీపీ, జనసేన, బీజేపీ ఒకే ఆలోచనతో ఉన్నాయి.. రాష్ట్రం అభివృద్ధే అజెండాగా పనిచేస్తున్నామని తెలిపారు..

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## జిల్లాలో కొనసాగుతున్న సన్న బియ్యం పంపిణీ



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం బుధవారం రెండో రోజు జిల్లాలో ముమ్మరంగా కొనసాగింది. వరంగల్ జిల్లా సంగెం మండలం గవిచర్ల, మొండ్రాయి గ్రామాల్లోని చౌక ధరల దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. జిల్లాలోని వర్ధన్నపేట మండల కేంద్రంలోని 3 చౌక ధరల దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అదేవిధంగా నర్సంపేట ఆర్డీఓ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, అధికారులు చెన్నరావుపేట మండలంలోని లింగపురం గ్రామంలో, ఖానాపూర్ మండలంలోని రంగంపేట గ్రామంలోని చౌక ధరల దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుండగా కార్డుదారులు రేషన్ దుకాణాల వద్దకు వచ్చి తీసుకెళ్తున్నారు. జిల్లాలోని 13 మండలాలలో 509 రేషన్ దుకాణాలకు గాను నేటివరకు 129 దుకాణాలలో సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించుకొని సుమారు 10 వేల 357 లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో నర్సంపేట, వరంగల్ ఆర్డీఓలు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## యాదవులు రాజ్యాధికారనికై ఉద్యమించాలి

**తెలంగాణ యాదవ విద్యావంతుల వేదిక రాష్ట అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్**



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో 10 శాతం ఉన్న యాదవులకు ఆత్మగౌరవం, హక్కులు అధికారం ఉండాలని హనుమకొండలోని పలివేల్పుల నందు విహారి కన్వెన్షన్ హాల్ లో యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు దాసరి కోటేశ్వర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకట్ యాదవ్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన యాదవులు ఆర్థిక,సామాజిక, సాంస్కృతిక మరియు రాజకీయ అవగాహనతోని ఉన్నత స్థానాలు అధిరోహించుటకు, సామాజిక న్యాయం పొందుటకు ప్రతి యాదవ బిడ్డ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో ముందుండాలంటే విద్యకు అధిక ప్రాముఖ్యత ఇస్తూ ఐక్యత,రాజకీయ అవగాహనతో రాజ్యాధికారం పొందాలని కోరారు. తెలంగాణ శాసనసభలో చట్టం చేసిన 42 శాతం రిజర్వేషన్లను పార్లమెంట్ లో చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజు యాదవ్, అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్, యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాక కుమారస్వామి యాదవ్, అఖిలభారత యాదవ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గిరివేని రాజయ్య యాదవ్, బొజ్జ రవీందర్ యాదవ్, కార్పొరేటర్ జక్కుల రజిత శ్రీనివాస్ యాదవ్, పోతరబోయిన రాజయ్య యాదవ్,రాజకుమార్ యాదవ్, బండి పర్వతాలు యాదవ్ గుమ్మయ్య యాదవ్, నాగరాజు యాదవ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఒక్కరికి జైలుశిక్ష

**16 మందికి జరిమానా**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కమీషనర్ సంప్రీత్ సింగ్ ఐపిఎస్, టి సత్యనారాయణ ఏసిపిల పర్యవేక్షణలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన(17) మంది వ్యక్తులను మేజిస్ట్రేట్ అబ్బోజు వేంకటేశం ఎదుట హాజరు పరచగా పోలేపాక అజయ్ (23)తండ్రి ఐలయ్య కొగిలవాయి, హన్మకొండకు (3) రోజుల జైలుశిక్ష పడగా పరకాల సబ్ జైలుకు పంపి, మిగత (16) మంది వ్యక్తులకు 18,000/-రూపాయల జరిమానా విధించారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన (02) వ్యక్తులను కోర్టులో హాజరు పర్చగా వారికి 1000/- రూపాయల జరిమానా విధించారని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె రామకృష్ణ తెలిపారు.

# వైభవంగా ఇల్లందకుంట శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వేడుక నిర్వహణ





### రామనామ స్మరణతో మారుమోగనున్న ఇల్లంతకుంట శ్రీ సీతారాముల ఆలయం

**కరీంనగర్ జిల్లా (ఇల్లంత కుంట) జై భీమ్ న్యూస్**

రెండో భద్రాదిగా ఖ్యాతి గాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారాముల ఆలయంలో ఈ నెల 6వ తేదీ, ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ పునీత కార్యక్రమం ఘనంగా జరిగేందుకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అధికారులను సమన్వయం చేసి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ఇల్లందకుంటలో జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కళ్యాణ మహోత్సవం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఈ పవిత్ర కార్యానికి పార్టీలకు అతీతంగా అందరూ సహకరించాలి, స్వామివారి భక్తి సేవలో రాజకీయాలకు తావులేదని స్పష్టం చేశారు. కళ్యాణానికి 30,000 - 40,000 మంది భక్తులు హాజరవుతారని, వారు ఎలాంటి ఇబ్బంది పడకుండా తాగునీటి సరఫరా, శానిటేషన్, మెడికల్ క్యాంప్ వంటి ఏర్పాట్లు ముందస్తుగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఏ చిన్న అంతరాయం కూడా కలగకూడదని, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు స్థానిక మిల్లర్లు సహాయ సహకారాలు అందించాలి అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్క పార్టీ సహకరించాలి, ఆలయ పరిసరాల్లో ఏ రాజకీయ ఫ్లెక్సీలు పెట్టకూడదని స్పష్టం చేశారు. తలంబ్రాలు, ఆలయ నిధుల వినియోగం పూర్తిగా దేవదాయ శాఖ ఆధ్వర్యంలో జరగాలని, జిల్లాకు ముగ్గురు మంత్రుల్లో ఎవరు వచ్చినా తాను వారితో కలిసి పాల్గొంటానని తెలిపారు. కేసీఆర్ హయాంలో శ్రీరామ నవమి కోసం కలెక్టర్ అకౌంట్ నుంచి రూ. 10 లక్షలు కేటాయించేవారని, అదే విధంగా ఈ ఏడాది కూడా ఆ నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆలయ ఇంచార్జ్ ఈవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం విజయవంతంగా జరిపేందుకు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కోరారు.

# హైదరాబాద్ జవహర్ నగర్ డంపింగ్ యార్డును పరిశీలించిన కలెక్టర్లు, కమిషనర్





**ఆధునిక టెక్నాలజీతో చెత్త నుండి వేరు చేస్తున్న వివిధ పద్ధతుల పరిశీలన**

**జీడబ్ల్యూఎంసీ పరిధిలోనూ ఇదే తరహా విధానం అమలుకు యోచన**

**శుక్రవారం నాడు రాంపూర్ డంపింగ్ యార్డును పరిశీలించనున్న రాంకీ సంస్థ ప్రతినిధులు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డును హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే బుధవారం సందర్శించారు. జీహెచ్ఎంసీలో అమలవుతున్న ఘన వ్యర్థాల నిర్వహణ పద్ధతి, చెత్త నుంచి విద్యుత్తు తయారీ, చెత్త ట్రాన్స్ఫర్ తయారీ స్టేషన్లను వారు పరిశీలించారు. హైదరాబాద్ లోని వివిధ డివిజన్ల నుండి చెత్తను ఏ విధంగా తరలిస్తున్నారు, డంపింగ్ యార్డు వద్ద ఎలాంటి పద్ధతులను అనుసరిస్తు న్నారు, చెత్తను ఏ విధంగా రీసైక్లింగ్ చేస్తున్నారనే విషయాలను క్షేత్రస్థాయిలో ఇరువురు కలెక్టర్లు, కమిషనర్ అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై స్టడీ టూర్‌లో భాగంగా డంపింగ్‌యార్డ్‌ను సందర్శించిన కలెక్టర్లు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెత్త నుండి వేరు చేయడానికి అనుసరిస్తున్న ఆధునిక పద్ధతులు, వ్యర్థ పదార్థాల ద్వారా వివిధ రకాల ఉత్పత్తి, నిర్వహణ గురించి కలెక్టర్లు, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ లకు ఘన వ్యర్దాల నిర్వహణ చేపడుతున్న రాంకీ సంస్థ ప్రతినిధులు వివరించారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు ప్రతిరోజు వస్తున్న 1000 మెట్రిక్ టన్నుల చెత్త, సెగ్రిగేషన్, ఆ తదుపరి ప్రక్రియ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాంకీ సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని వివిధ డివిజన్ల నుండి డంపింగ్ యార్డ్ కు వస్తున్న చెత్త, ఇతర వ్యర్థాలను ఏ విధంగా చేస్తే బాగుంటుందని సంస్థ ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లగా శాశ్వత పరిష్కారానికి ఉన్న అవకాశాలను పరిశీలించేందుకు వరంగల్ కు ఒక కమిటీని శుక్రవారం నాడు పంపించనున్నట్లు రాంకీ సంస్థ ప్రతినిధులు కలెక్టర్లకు వివరించారు. ఈ సందర్భంగా హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ చెత్తతో విద్యుత్తును ఉత్పత్తి చేయడం అద్భుతమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని చెత్తను జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌కు తరలించి ఆధునిక టెక్నాలజీతో అద్భుతాలు సృష్టించడం అభినందనీయమని కలెక్టర్లు కొనియాడారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డులో చెత్త నుంచి కరెంట్, గ్యాస్‌ను తయారు చేస్తున్న విధానాన్ని పరిశీలించామని, ఇదే తరహాలో గ్రేటర్ వరంగల్ లో అభివృద్ధి చేస్తామని చెప్పారు.డంపింగ్‌యార్డ్‌లో కొత్త టెక్నాలజీతో చేస్తున్న అధ్యయనాలు బాగున్నాయని వారు ఈ సందర్భంగా కితాబిచ్చారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాంపూర్ డంపింగ్ యార్డు ను జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వద్ద సాలీడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ బాధ్యతలను నిర్వహిస్తున్న రాంకీ సంస్థ ప్రతినిధులు శుక్రవారం సందర్శించనున్నారు. రాంపూర్ డంపింగ్ యార్డ్ వద్ద ఎలాంటి పద్ధతులను అనుసరిస్తే ఇబ్బందులు ఉండవనే అవకాశాలను పరిశీలిస్తారు.

## మానవ అక్రమ రవాణాపై కళాశాల విద్యార్థులకు అవగాహన

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

మానవ అక్రమ రవాణాపై యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం, పోలీస్ కళా బృందం, సుబేదారి పోలీసుల ఆధ్వర్యంలో న్యూసైన్స్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిన్నారులతో ఎలాంటి పనులు చేయించుకోవద్దన్నారు. నవజాత శిశువులను అక్రమంగా దత్తత తీసుకోవడం నేరమని, ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే డయల్ 100 లేదా చైల్డ్ హెల్ప్ న్కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సుబేదారి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, ఏ.హెచ్.టి.యూ ఇన్స్పెక్టర్ వెంకన్నతో పాటు ఎస్ఐలు, జాగృతి కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.



# హెచ్.సి.యు. విద్యార్థులపై పోలీసుల లాఠీ చార్జిని ఖండిస్తూ మంత్రి కొండా సురేఖ ఇల్లు ముట్టడించిన కెయు విద్యార్థి సంఘాలు

**విద్యార్థి సంఘాల నాయకులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట**

**విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేసి శుభదారి పోలీస్ స్టేషన్ లో తరలించి, నిర్బంధించిన పోలీసులు**

**రాష్ట్ర ప్రభుత్వం హెచ్.సి.యు. భూములను వేలం వేసే ఆలోచనను రాష్ట్రప్రభుత్వం విరమించుకోవాలి**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పై పోలీసులు జరిపిన లాటి చార్జీలు నిరసిస్తూ కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు బుధవారం హనుమకొండలోని రాంనగర్ లో గల మంత్రి హొండా సురేఖ ఇల్లు ముట్టడించటం జరిగింది. పోలీసు వలయాన్ని ఛేదించుకొని విద్యార్థులు కొండ సురేఖ ఇంటి గేటు ముందు కూర్చొని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేయడం జరిగింది. పోలీసులకు విద్యార్థి సంఘ నాయకులకు తీవ్ర వాగ్వాదం తోపులాట జరిగింది. విద్యార్థులను పోలీసులు బలవంతంగా వ్యాన్లలో ఎక్కించి సుబేదారి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హెచ్.సి.యు విద్యార్థుల పట్ల కర్కశంగా, అత్యంత పాశవీకంగా వ్యవహరిస్తూ, అక్రమ లాఠీ చార్జిలకు పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులపై లాఠీ ఛార్జి కి పాల్పడిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. హెచ్.సి.యు. భూములను కార్పొరేట్, పెట్టుబడిదారులకు అప్పగించే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హెచ్సీయూలో చెట్లను నరికి వేస్తూ పర్యావరణాన్ని దెబ్బతీసే చర్యలను విరమించుకోవాలని అన్నారు. ప్రభుత్వ భూములను, విశ్వవిద్యాలయాల భూములను పరిరక్షించాల్సిన ప్రభుత్వమే వాటిని తెగ నమ్మాలని చూడటం కంచే చేను మేసిన చందంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, భవిష్యత్ విద్యార్థుల ప్రయోజనాలకు, యూనివర్సిటీలో పరిశోధనల అభివృద్ధికి, నాణ్యమైన ప్రయోగశాలల నిర్మాణానికి ఉపయోగపడే భూములను వేలం వేసే పద్ధతులను విడనాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు మొగిలి వెంకట్ రెడ్డి (పి.డి.ఎస్.యు) భాషబోయిన సంతోష్ (ఏఐఎస్ఎఫ్), బి.నరసింహారావు (పి.డి.ఎస్.యు), కే.శ్రావణ్ (డి.ఎస్.ఏ) మాలోత్ రాజేష్ (యుఎస్ఎఫ్ఐ) మర్రి మహేష్ (పి.డి.ఎస్.యు) మంద నరేష్ (ఏబిఎస్ఎఫ్) ఎల్తూరి సాయికుమార్ (ఎస్.ఎస్.యు) కుమ్మరి శ్రీనాథ్ (ఎమ్.ఎస్.ఎఫ్), శివ నాస్తిక్ బిఎస్ఎఫ్, పాల్గొన్నారు. విద్యార్థి సంఘల నాయకుల అక్రమ అరెస్ట్ బి నరసింహారావు, మొగిలి వెంకట్ రెడ్డి, భాష బోయిన సంతోష్, మాలో రాజేష్, కే.శ్రావణ్, మర్రి మహేష్,కె. శ్రీనాథ్, ఇ.సాయి, వంశీ, శివ, సి.హెచ్. వినయ్ లను సుబేదారి పోలీస్ స్టేషన్లో అరెస్టు చేసి నిర్బంధించారు.

# ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలు ఒకే భోజనం

**సిద్దిపేట నియోజకవర్గంలో పలు గ్రామాలలో పలు వార్డులలో సన్న బియ్యం పంపిణీ చేసిన పూజల హరికృష్ణ**

**సిద్ధిపేట జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ భోజనం తింటున్నారో రాష్ట్ర ప్రజలు కూడా అదే భోజనం తినాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టిందని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. బుధవారం సిద్ధిపేట రూరల్ మండల పరిధిలోని బుస్సాపూర్ చింతమడక, నారాయణ రావు పేట, మండల కేంద్రంలో కొందరావు పల్లి గ్రామాలలో మరియు సిద్దిపేట పట్టణం లో 11 వ వార్డు 12 వ వార్డు ల లో సన్న బియ్యం పథకం కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో దొడ్డు బియ్యం పంపిణీ చేసి ప్రజలను తీవ్ర అవస్థలకు గురి చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేను చేసిన భోజనం రాష్ట్ర ప్రజలు చేయాలని ఆలోచనతో ప్రతి పేదవాడి కి నాణ్యమైన సన్న బియ్యంతో భోజనం చేయాలని ఈ పథకాన్ని ప్రారంభించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ప్రజలకు ముఖ్యమంత్రి రుణం తీర్చుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో హామీలు అన్ని అమలు చేసి ప్రజల కష్టాలను తీర్చడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బుచ్చిరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు మంద పాండు, మండల శాఖ నాయకులు అంజిరెడ్డి, బర్మా రామచంద్రం, మాజీ సర్పంచులు సదాశివరెడ్డి , దేవేందర్ రెడ్డి, ఏరాబోలు రాజి రెడ్డి,రాజ్ మహమద్, సాయి ప్రతాప్, ఇమ్రాన్, అనీల్ రెడ్డి, రాకేష్,గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లయ్య, ఆంజనేయులు, ఆలయ చైర్మన్ కరుణాకర్, బిట్లు శ్రీను, బాబీష్, రమేష్, కరుణకర్ సత్యనారాయణ, మల్లారెడ్డి, మహేందర్ రెడ్డి, మహిళలు కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ప్రభుత్వం జారుడు బల్లపై ఉంది

**బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్**

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 2జై భీమ్:**

బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోనీ దేవకీ ఫంక్షన్ హాల్ లో బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం జారుడు బల్లపై ఉందనీ విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మరియు అగ్రకుల పేదలకు అన్యాయం చేస్తుందని అన్నారు రాష్ట్రములో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయనీ దుయ్యబట్టారు రాష్ట్రము లోనీ గురుకుల పాఠశాలల్లో నిరంతరం ఫుడ్ పాయిజన్ లు మహిళాలపై అత్యాచారాలు హెచ్చుమీరుతున్నాయని పేర్కొన్నారు రాష్ట్ర రాజధానిలో జిల్లా కేంద్రాలలో మారుమూల గ్రామీణ ప్రాంతాలలో గంజాయి విచ్చలవిడిగా దొరుకుతుందని ఆరోపించారు గంజాయి ఇతర మత్తు పదార్థాలను తక్షణం రాష్ట్ర ప్రభుత్వం అరికట్టాలని డిమాండ్ చేశారు హెచ్ సి యు విద్యార్థుల పోరాటానికి బిఎస్పీ పార్టీ సంపూర్ణ మద్దత్తు ఇస్తుందని స్పష్టం చేశారు హెచ్ సి యు భూములను ఎట్టి పరిస్థితుల్లో అమ్మొద్దనీ హెచ్చరించారు అట్లాగే బీసీలకు 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సి ఉంటే 42 శాతం బిల్లు అసెంబ్లీలో ఎలా పెడతారని ప్రశ్నించారు బీసీలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న 56 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు బీసీల రిజర్వేషన్ల కోసం బిఎస్పీ పార్టీ పార్లమెంటు ముందు 42 రోజులు పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు ఉర్కొండ మండల కేంద్రంలో జరిగిన సంఘటనపై సీఎం పూర్తి స్థాయి విచారణ చేపట్టాలనీ కోరారు సీఎం రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టిన పబ్బతి ఆంజనేయస్వామి స్వామి గుడి దగ్గర భక్తులకు పూర్తి స్థాయి రక్షణ కల్పించాలని తెలిపారు. రాష్ట్రములో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బిఎస్పీ నిరంతరం పోరాడుతుందని అన్నారు అట్లాగే ఇ కార్యక్రమంలో సెంట్రల్ స్టేట్ కో ఆర్డినేటర్స్ దాగిళ్ళ దయానంద్ రావు నిషానీ రామచంద్రంలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ముదిరాజ్ లు కూడా మాట్లాడారు ఇ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శివరామకృష్ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుండెల ధర్మేందర్ అంతటి నాగన్న జిల్లా ఇంచార్జీలు బీసమోళ్ళ యోసేఫ్ పృధ్వీరాజ్ లు జిల్లా అధ్యక్షులు రాంచందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి హర్ష ముదిరాజ్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు మిద్దె మహేష్ అసెంబ్లీల ఇంచార్జీలు కొత్తపల్లి కుమార్ ఎట్టి ఆంజనేయులు వెంకటేష్ కృపానందం మోహన్ రెడ్డి, అసెంబ్లీల అధ్యక్షులు కళ్యాణ్ కురుమయ్య మల్లన్న బాలు నాయకులు మీడియా శ్రీనివాస్ నాగేష్, భాస్కర్ నాగరాజు మహేష్ రాజేష్ మరియు వివిధ జిల్లాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# హెచ్.సి.యు భూముల వేలాన్ని విరమించుకోవాలి

**విద్యార్థుల పట్ల ప్రభుత్వ దమనకాండ నిలిపివేయాలి**

**హెచ్.సి.యు బయోడైవర్సిని రక్షించాలి**

**మేరుగు సాయి కుమార్ ఎబివిపి కేయూ అధ్యక్షుడు**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హెచ్.సి.యు భూముల వేలాన్ని ఆపివేయాలని, వెంటనే ఆ భూములను యూనివర్సిటీ యాజమాన్యానికి అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఎబివిపి కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో యూనివర్సిటీలోని అన్ని విభాగాల తరగతులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేయూ ఎబివిపి అధ్యక్షుడు మేరుగు సాయి కుమార్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యం తెస్తామంటూ ప్రగల్భాలు పలుకుతూ ఆ ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను లాక్కోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. రేవంత్ రెడ్డి నీ నీచ రాజకీయాలు మానుకోని విద్య వ్యవస్థ పట్ల నీకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే 400 ఎకరాల భూమిని హెచ్.సి.యు యాజమాన్యానికి అప్పచెప్పాలని డిమాండ్ చేశారు.లేనిచో ఎబివిపి ఆధ్వర్యంలో దీర్ఘ కాలిక ఉద్యమాలు నిర్వహించి హెచ్.సి.యు బయోడైవర్సిని కాపాడతామని పేర్కొన్నారు. శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థుల పట్ల పోలీసుల దాడులు సరైనది కాదని రాబోయే రోజుల్లో విద్యార్థి లోకం ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు ప్రశాంత్, పూజ, సంయుక్త, సాయి ప్రియ, శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో 3తేదీన జరిగే చలో సెక్రటేరియట్ ముట్టడిని విజయవంతం చేయండి

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



ఏప్రిల్ 3న రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాలు, ఇచ్చిన చలో సెక్రటేరియట్ ముట్టడిని విజయవంతం చేయాలని పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్.సి.యు భూములను కాపాడుకునే బాధ్యత విద్యార్థుల పై ఉందని అన్నారు ఈరోజు హెచ్ సి యు భూములను వేలం వేసివారు మరి రేపు మరో యూనివర్సిటీ భూములను వేలం వేయడానికి సిద్ధమైతారని అటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వము , హెచ్ సి యు భూములను కార్పొరేట్ శక్తులకి కట్టబెట్టే కుట్ర భాగంగానే విద్యావ్యవస్థను మొత్తము కార్పొరేట్ పరం చేయడానికి పూనుకున్నారని అందుకుగానే విద్యారంగానికి బడ్జెట్లో తక్కువ నిధులను కేటాయిస్తూ స్కాలర్షిప్ ఫీజ్ రింబర్స్మెంట్ విడుదల చేయకుండా ఈ రోజు ప్రభుత్వ యూనివర్సిటీలను ధ్వంసం చేసే పనిలో నిమగ్నమైందని అన్నారు. యూనివర్సిటీల భూములను విద్య హక్కును పరిరక్షించుకునే కనీస బాధ్యత విద్యార్థులపై ఉన్నదన్నారు హెచ్ సి యులో 400 ఎకరాలు భూమి పరిరక్షణ కోసం వేలం వేయడానికి వ్యతిరేకంగా జరుగుతున్న విద్యార్థుల ఉద్యమానికి ప్రజా సంఘాలు మద్దతు ఇవ్వాలని కోరారు.

# డిగ్రీ ఎగ్జామినేషన్ ఫీజు డేట్‌ను పెంచాలి

**పి.డి.ఎస్.యూ జిల్లా కార్యవర్గం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పిడిఎస్యు జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు హనంకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంజిత్ కుమార్ వంశీకృష్ణ మాట్లాడుతూ డిగ్రీ సెమిస్టర్ ఎగ్జామ్ ఫీజు గడువు ఈరోజుతో ముగుస్తుంది కానీ వరుసగా వచ్చిన సెలవుల కారణంగా అనేకమంది విద్యార్థులు సమయానికి ఫీజులు కట్టలేకపోయారు కావున ఎగ్జామ్ ఫీజు గడువును పెంచి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూడాలని పి.డి.ఎస్.యు జిల్లా కార్యవర్గంగా మేము డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు అన్వేష్, ప్రేమ్ రాజ్ పాల్గొన్నారు.




# అంతరరాష్ట్ర దొంగను అరెస్ట్ చేసిన మడికొండ పోలీసులు

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఆర్ఎన్ఆర్ కాలనీ వద్ద వాహన తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి అనుమానస్పదంగా సంచారిస్తూ ఉండగా మడికొండ పోలీస్ వారు అతడిని పట్టుకుని విచారించగా అతడు పొంతన లేని సమాధానాలు చెప్పడం గమనించి అతడిని సోద చేయగా అతని వద్ద బంగారు ఆభరణాలు లభించడంతో ఇవి ఎక్కడివి అని అడుగగా అతడు వాటిని మడికొండ వెస్ట్ సిటీ ప్రాంతంలో దొంగతనం చేశాను అని చెప్పగా వెంటనే ఇద్దరు పంచులను పిలిపించి పంచానామా నిర్వహించడం జరిగింది. విచారణలో అతడు తన పేరు కనకరాజు సాయి శ్రీధర్ సికింద్రాబాద్ అని తెలిపి వాటిని వెస్ట్ సిటీలో దొంగతనం చేసాక వాటిని అమ్మడం కోసం ప్రస్తుతం ఇక్కడ ఏదైనా బంగారం షాప్ ఉందా అని వెతుకుతూ వచ్చాను అని చెప్పడం జరిగింది. నేరస్థుని వద్ద నుండి ఒక నల్ల పూసల దండ, ఒక బంగారు చైన్, ఒక డైమండ్ లాకెట్ చైన్ వీటి మొత్తం విలువ సుమారు 60గ్రాములు ఉంటుంది. నిందితుడు మడికొండ పోలీస్ స్టేషన్ తో పాటు మాట్వాడ కేయూసి, కరీంనగర్ రూరల్, సూర్యాపేట జిల్లా చివ్వేంల పోలీస్ స్టేషన్ ల యందు దొంగతనాలు చేసినట్టుగా ఒప్పుకున్నాడు. నేరస్థుడిని పంచానామా అనంతరం రిమాండ్ కు తరలించడం జరిగింది. నేరస్థుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన మడికొండ ఇన్స్పెక్టర్ కిషన్ ని ఎస్ఐ రాజ్ కుమార్, మడికొండ పోలీస్ సిబ్బందిని సిసిఎస్ ఇన్స్పెక్టర్ లు బాలాజీ వరప్రసాద్, రఘు వారి సిబ్బందిని టెక్నికల్ టీమ్ ఏఏఓ సల్మాన్ పాషా, నగేష్ ప్రవీణ్, వినయ్ అందరిని ఉన్నతాధికారులు అభినందించారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి హనుమకొండ డాక్టర్ ఏ. అప్పయ్య పిహెచ్సి గోపాలపూర్, జీలుగుల, దండేపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లను ఆకస్మికంగా సందర్శించారు. గోపాల్ పూర్ పిహెచ్సి పరిధిలో ఉన్నటువంటి 1704 బీపీ, 874 షుగర్ పేషెంట్ లకు సరియైన మందులు అందిస్తున్నట్లు తగిన ఫోలో అప్ సేవలు అందించాలన్నారు. వ్యాక్సిన్ స్టోరేజ్, ఐఎల్ఆర్ రికార్డులు పరిశీలించడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు ఎక్కువగా జరిగేలా గర్భిణీ స్త్రీలను ప్రోత్సహించాలన్నారు. పిహెచ్సి, అన్ని ఉప కేంద్రాల పరిధిలో ఓఆర్ఎస్ ప్యాకెట్ లు అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలకు, ఉపాధి హామీ కార్మికులకు వేసవి కాలం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కలిగించాలన్నారు. జీలుగుల, దండేపల్లిలో బుధవారం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ అమలును పరిశీలించారు. ఈ సంధర్భంగా జీలుగులలో డ్యూ లిస్ట్ ప్రకారం 2 డోసులకు 2 డోసులు, దండేపల్లిలో 6 డోసులకు గాను 6 డోసులు ఇచ్చినట్లు సంభ%శీ%దిత ఏఎన్ఎం తెలిపారు. జీలుగులలో 30 సంవత్సరముల పై బడిన 3100 మందికి గాను 2156 మందికి, దండేపల్లిలో 2672కు గాను 1958 మందికి స్క్రినింగ్ చేయడానికి గమనించి సంబ%శీ%దిత సిబ్బందిని మందలించి మిగిలిన వారందరినీ వెంటనే స్క్రినింగ్ చేయాలన్నారు. ఇటీవల నిర్వహించిన ఎల్ సిడిసి సర్వేలో జిలుగులలో 7, దండేపల్లిలో ఒక అనుమానిత కేసులను గుర్తించ%శీ%డం జరిగిందని అలాగే జీలుగుల (01), దండేపల్లి (01)లో క్షయ వ్యాధిగ్రస్తులకు చికిత్స అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. దండేపల్లిలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవన నిర్మాణాన్ని పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్ ను త్వరగా నిర్మాణాన్ని పూర్తి చేయవలసిందన్నారు. ఈ సందర్శనలో వైద్యధికారి డాక్టర్ విజేందర్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ సంపత్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటుపై సుప్రీం కోర్టు స్పందన

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

న్యూఢిల్లీ, తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసుపై సుప్రీం కోర్టులో బుధవారం రోజున విచారణ ప్రారంభమైంది. బీఆర్ఎస్ నేతలు పాడి కౌశిక్ రెడ్డి, కేటీఆర్, బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ జరుగుతోంది. గత విచారణ సందర్భంగా పిటిషనర్ల తరఫున న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఈరోజు ప్రతివాదులుగా ఉన్న తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేల తరఫున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గి, అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించనున్నారు. ప్రస్తుతం స్పీకర్ తరఫున ముకుల్ రోహత్గి వాదనలు ప్రారంభించారు. స్పీకర్ విశేషాధికారాల్లో కోర్టులు జోక్యం చేసుకోరాదని.. స్పీకర్ నిర్ణయం తీసుకున్న తరువాతే న్యాయ సమీక్షకు అవకాశం ఉందన్నారు. ఫిరాయింపులపై హైకోర్టు ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని.. అక్కడ కేసు పెండింగ్‌లోనే ఉందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ముకుల్ రోహత్గి వాదనలు గతంలో సుప్రీం రాజ్యాంగ ధర్మాసనాలు ఇచ్చిన తీర్పులకు భిన్నంగా ఉందని జస్టిస్ బిఆర్ గవాయ్ అన్నారు. స్పీకర్‌కు రాజ్యాంగం కల్పించిన విశేషాధికారాలను కోర్టులు హరించలేవని ముకుల్ రోహత్గి వాదించారు. దీనిపై జస్టిస్ బిఆర్ గవాయ్ మాట్లాడుతూ.. స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే కోర్టులు జోక్యం చేసుకోకూడదా అని ప్రశ్నిస్తూ.. స్పీకర్ ఐదేళ్ల వరకూ నిర్ణయం తీసుకోకపోతే అంతవరకూ కోర్టులు నిర్ణయం తీసుకోకూడదా అని అడిగారు. ఒక రాజ్యాంగ వ్యవస్థపై మరో రాజ్యంగ వ్యవస్థ పెత్తనం చేయలేదని ముకుల్ రోహత్గి తెలిపారు. అయితే స్పీకర్‌కు సరైన సమయంలో నిర్ణయం తీసుకోమని విజ్ఞప్తి చేయడమో, ఆదేశించడమో కోర్టులు చేయకూడదా అని ముకుల్‌ను జస్టిస్ బిఆర్ గవాయ్ ప్రశ్నించారు. ఫిరాయింపులపై పిటీషనర్ల ఇష్టానుసారం స్పీకర్ వ్యవహరించలేరని.. 18.03.2024న పిటీషనర్లు స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారని రోహత్గి తెలిపారు. 16.01.2025న 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారని.. స్పీకర్ తన విధులను నిర్వర్తిస్తున్నారని వాదించారు. స్పీకర్‌పై నమ్మకం లేక రిట్‌ల పైన రిట్‌లు దాఖలు చేయడం ఎందుకు?...స్పీకర్ నిర్ణయం తీసుకునేంత వరకూ ఎందుకు పిటీషనర్లు ఆగరని సీనియర్ న్యాయవాది ప్రశ్నించారు. ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన వారంలోనే కోర్టులో పిటిషన్ వేశారని కోర్టుకు తెలిపారు. ఒకదాని తర్వాత మరొక రిట్ పిటిషన్లు దాఖలు చేస్తూ వచ్చారన్నారు. కనీసం ఆలోచించే అవకాశం కూడా లేకుండా కోర్టులో రిట్ పిటిషన్లు దాఖలు చేస్తూ వచ్చారన్నారు. సింగిల్ జడ్జి బెంచ్ నాలుగు వారాల్లో షెడ్యూల్ చేయాలని చెప్పిందని.. ఆ ఆదేశాలను డివిజన్ బెంచ్ కొట్టేసిందని తెలిపారు. రాణా కేసుతో ఈ కేసును ముడి పెడుతున్నారని.. అది ఏమాత్రం సమంజసం కాదని.. రాణా కేసు పూర్తిగా భిన్నమైన వ్యవహారమని ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. రోహత్గి వాదనల్లో జస్టిస్ బీఆర్ గవాయ్ జోక్యం చేసుకున్నారు. కోర్టులు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరిస్తాయని న్యాయమూర్తి స్పష్టం చేశారు. స్పీకర్ చర్య తీసుకోకపోతే.. నాలుగురు సంవత్సరాలు స్పీకర్ ఏమీ చేయకపోతే, కోర్టులు చూసూ ఉండాల్సిందేనా అని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు.

## భద్రకాళి అమ్మవారికి లక్ష మల్లెపూలతో లక్షపుష్పార్చనలు



**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవ స్థానంలో వసంత నవరాత్ర మహెరీత్సవములు నాల్గవ రోజుకు చేరుకు న్నాయి. నాల్గవ రోజు కార్యక్రమాలలో బుధవారం భాగంగా ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపవలసిన విశేష జపహెరీ మార్చనాభిషేకములు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష మల్లెపూలతో లక్షపుష్పార్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. బుధవారం లక్షపుష్పార్చన కార్యక్రమానికి వరంగల్ ప్రముఖ న్యాయవాది భాస్కరవజ్ఝల పురుషోత్తం-భవాని దంపతులు వ్యవహరించారని భద్రకాళీ దేవస్థానం వరంగల్ కార్యనిర్వహణాధికారి, సహాయ కమీషనర్ కె.శేషుభారతి తెలియజేశారు.

## పేదలకు ఇళ్లస్థలాలు

**అభివృద్ధి లక్ష్యంగా బాబు కృషి**
**మంత్రి బాలవీరాంజనేయస్వామి**

**అమరావతి,ఏప్రిల్2(జై భీమ్ న్యూస్):**

పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల భూమి ఇళ్ల స్థలాల కోసం ఇస్తామని మంత్రి బాల వీరాంజనేయ స్వామి తెలిపారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు పని చేస్తున్నారని తెలిపారు.. 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులు తరిమేశారు... సీఎం చంద్రబాబు తిరిగి రాష్ట్రానికి ప్రాజెక్టులు తీసుకువస్తున్నారని వెల్లడించారు.. ఇక, ఓ కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉన్నా వారి అందరికీ తల్లికి వందనం ఇస్తామని స్పష్టం చేశారు.. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పని చేస్తున్నారని తెలిపిన ఆయన.. జలజీవన్ మిషన్ ని గత ప్రభుత్వంలో దుర్వినియోగం చేశారని మండిపడ్డారు.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ-సీఎం పవన్ కల్యాణ్ జలజీవన్ మిషన్ ని గాడిలో పెట్టారని తెలిపారు.. గత ఐదేళ్లలో రాష్ట్రంలో గోతుల నిర్మాణం జరిగింది అంటూ.. అప్పటి రోడ్ల పరిస్థితిపై సె-టైర్లు వేశారు.. అయితే, గత ప్రభుత్వ హయాంలో నిధులన్నీ ఏమైపోయాయో తెలియడం లేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.. కూటమి ప్రభుత్వం వచ్చిన 10 నెలల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా సిమెంట్ రోడ్లు వేశామని గుర్తుచేశారు.

## ఆడుదాం ఆంధ్రాలో ఎక్కడా అవినీతి లేదు

**ఎన్ని కేసులు పెట్టుకున్నా భయపడేది లేదు**
**అరెస్ట్ చేసి సంబరాలు చేసుకోవడమే మీ లక్ష్యమా**
**మాజీమంత్రి ఆర్కె రోజా ఘాటు వ్యాఖ్యలు**

**అమరావతి,ఏప్రిల్2(జై భీమ్ న్యూస్):**

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తారన్న భయంతో కేసులు పెడుతున్నారని వైసిపి నేత మాజీ మంత్రి ఆర్కే రోజా విమర్శించారు. తప్పు చేసినట్లు ఆధారాలు ఉంటే కేసులు పెట్టండి. మీరు ఎన్ని కేసులు పెట్టినా మేము సిద్ధంగా ఉన్నాం అని సవాల్ చేశారు.. ఆడుదాం ఆంధ్రాలో అవినీతి జరగలేదు. నిబంధనల ప్రకారం ఆడుదాం ఆంధ్రా నిర్వహించాం.. శాప్ చైర్మన్ కు, స్పోర్ట్స్ మినిస్టర్ కు ఏమి సంబంధం లేదని స్పష్టం చేవారు. అసెంబ్లీలో, మండలిలో ఆడుదాం ఆంధ్రాలో ఏ అవినీతి జరగలేదని నివేదిక ఇచ్చారు. రోజాను, కొడాలి నాని, అంబటి రాంబాబు, పేర్ని నానిని అరెస్టు చేసి సంబరాలు చేసుకోవాలని చూస్తున్నారు.. మేం భయపడబోం అని అన్నారు..ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై రోజా.. ఘాటు వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, లోకేష్ కుటుంబాలను బంగారుమయం చేసుకుంటారేమో.. కానీ, పేద ప్రజలకు చేసేదేమీ లేదన్నారు.. చంద్రబాబు మీటింగులకు వచ్చిన జనం మధ్యలోనే వెళ్లిపోతున్నారు.. ఇక, పవన్ కల్యాణ్ ఎక్కడ నిద్రపోతున్నారో అర్థం కావటం లేదని ఎద్దేవా చేశారు. మొన్న వీళ్ల వెకిలి డ్యాన్సులకు పడిపడి నవ్వారు.. తిరుమలలో విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నా ఈ సనాతన యోధుడు ప్రశ్నించటం లేదు.. తిరుమలలో జరిగిన అన్యాయాలు ప్రశ్నించే బాధ్యత మీకు లేదా..? వక్ఫ్ బిల్లుపై వీరు చేస్తున్న వ్యవహారాన్ని రాష్ట్రంలో ఉన్న ముస్లింలు మొత్తం చూస్తున్నారు.. అసలు, బీజేపీకి భయపడి పవన్ కల్యాణ్ ఎక్కడా ఇఫ్తార్ లో కూడా పాల్గొనలేదన్నారు.. వైసీపీలో గట్టిగా మాట్లాడే వారిని టార్గెట్ చేస్తున్న కూటమి ప్రభుత్వం.. ప్రశ్నించే గొంతులను అక్రమ కేసులతో భయపెట్టాలని చేస్తున్నారు.. రాబోయే రోజుల్లో వాళ్ళ నేతలు కూడా చూస్తారని హెచ్చరించారు.. ఇంతవరకు ఆడుదాం ఆంధ్రపై కేసులు బుక్ అవ్వలేదు.. అసెంబ్లీలో ఇప్పటికే అన్నీ విషయాలు స్పష్టంగా చెప్పాం.. ఈ వ్యవహారంలో నాకు, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఏం సంబంధం లేదన్నారు. లోపల ఒక మాట, బయట ఒక మాట మాట్లాడుతున్నారు.. అంతా పారదర్శకంగా జరిగింది.. రోజాని అరెస్ట్ చేసి సంబరాలు చేసుకోవాలనే ఆశ ఉంది.. కొడాలి నాని, పేర్ని నాని, అంబటి రాంబాబును అరెస్ట్ చేయించాలనే ఆలోచన తప్ప మరొకటి లేదన్నారు. మాజీ మంత్రుల అరెస్టులు, వరుసగా నమోదవుతున్న కేసులపై స్పందించిన రోజా.. వైసీపీలో బలమైన నాయకత్వాన్ని తొక్కడానికి వాళ్ల నోట్లు నొక్కడానికి కేసులు పెడుతున్నారని రోజా మండిపడ్డారు.

## ఆంధ్రలో తొలి బర్డ్‌ఫ్లూ మరణం

**వ్యాధి సోకి చిన్నారి మృతి**

**పల్నాడు,ఏప్రిల్2(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తొలి బర్డ్ ఫ్లూ మరణం సంభవించింది. పల్నాడు జిల్లా నరసరావుపేటకి చెందిన రెండేళ్ల చిన్నారి బర్డ్ ఫ్లూ వైరస్ తో మృతి చెందింది. పచ్చి కోడి మాంసం తినడం వల్ల బర్డ్ ఫ్లూ సోకి మరణించిందని ఎయిమ్స్ వైద్యులు ధృవీకరించారు. గత నెల 4వ తేదీన జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులతో మంగళగిరి ఎయిమ్స్‌లో చిన్నారిని జాయిన్ చేశారు. చిన్నారి మృతి చెందినట్లు డాక్టర్లు ప్రకటించారు. అయితే, చికిత్స అందించే సమయంలో చిన్నారి గొంతు, ముక్కు నుంచి స్వాబ్ శాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపించారు. నివేదిక అనుమానంగా రావడంతో పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ల్యాబ్ కు శాంపిల్స్ పంపారు వైద్యులు. అయితే, చిన్నారికి హెచ్5 ఎన్1 వైరస్ గా నిర్ధారణ అయింది. బర్డ్ ఫ్లూ మృతిగా తేలడంతో వైద్యారోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. బర్డ్ ఫ్లూ తో మృతి చెందిన చిన్నారి కుటుంబ సభ్యుల నుంచి శ్వాబ్ శాంపిల్స్ డాక్టర్లు సేకరించారు. ముందు జాగ్రత్తగా మరిన్ని వైద్య పరీక్షల కోసం శాంపిల్స్ తీసుకున్నారు. శ్వాబ్ శాంపిల్స్ ను ఎయిమ్స్, పూణే వైరాలజీ ల్యాబ్ కు అధికారులు పంపనున్నారు. చుట్టుపక్కల ఎవరూ జ్వరంతో బాధపడడం లేదని గుర్తించారు. చిన్నారి కుటు-ంబం నివాసం ఉండే ఇంటికి కిలోమీటరు దూరంలో మాంసం దుకాణం నిర్వహిస్తున్నట్లు-వైద్యాధికారులు గుర్తించారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మార్చ్ 4న పాపకి జ్వరం రావడంతో నరసరావుపేట ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించాం.. పరిస్థితి విషమంగా ఉండటంతో మంగళగిరి ఎయిమ్స్ లో జాయిన్ చేశారు.. 10 రోజుల చికిత్స తర్వాత పాప చనిపోవడం జరిగింది.. వైద్యులకు అనుమానం వచ్చి పూణే ల్యాబ్ కి రక్త నమూనాలు పంపించారు. నిన్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇంటికి వచ్చి మీ పాప బర్డ్ ఫ్లూ వ్యాధితో చనిపోయింది అని చిన్నారి పెద్దనాన్న చెప్పారు.

## ముస్లింల సంక్షేమానికి వక్ఫ్ ఆస్తులు

**న్యూఢిల్లీ,ఏప్రిల్2(జై భీమ్ న్యూస్):**

వక్ఫ్ ఆస్తులు దుర్వినియోగం కాకుండా ముస్లింల సంక్షేమానికి వినియోగించాలన్నదే తమ డిమాండ్ అని తెలుగుదేశం పార్టీ స్పష్టం చేసింది. వక్ఫ్ బిల్లుపై లోక్‌సభలో టీడీపీ ఎంపీ కృష్ణ ప్రసాద్ మాట్లాడారు. వక్ఫ్ కు రూ.1.2 లక్షల కోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయని అన్నారు. ఈ ఆస్తులు దుర్వినియోగానికి గురయ్యాయని తెలిపారు. ఈ ఆస్తిని ముస్లింల సంక్షేమం కోసం, మహిళల సంక్షేమం కోసం ఉపయోగించాలని తమ పార్టీ కోరుతోందన్నారు. దీనిని మెరుగుపరచాల్సిన అవసరం ఉందని తాము విశ్వసిస్తున్నట్లు తెలిపారు. జేపీసీని డిమాండ్ చేసిన మొదటి పార్టీ తమదే అని పార్లమెంట్‌లో స్పష్టం చేశారు. 97 లక్షలకు పైగా కమ్యూనికేషన్లు జరిగాయని ఆయన అన్నారు.

## లోక్‌సభలో వక్ఫ్‌చట్ట చట్టసవరణ బిల్లు

**చట్ట సవరణ ఎవరికీ వ్యతిరేకం కాదు**
**లేకుంటే పార్లమెంట్ స్థలం కూడావక్ఫ్‌దే అంటారు**
**కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,ఏప్రిల్2(జై భీమ్ న్యూస్):**

వక్ఫ్ చట్టంపై వాడీవేడీ చర్చ జరిగింది. లోక్‌సభలో బిల్లుపై పలువురు ఎంపిలు తమ అభిప్రాయాలను తెలియచేశారు. వక్ఫ్ చట్ట సవరణ జరగకుంటే...పార్లమెంట్ భవనం కూడా దాని కిందకు వచ్చేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు. అయితే ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. అందులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. పార్లమెంట్ ఉభయ సభ్యులతో కూడిన జేపీసీకి అభినందనలు. మొత్తం 284 ప్రతినిధులు, 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు జేపీసీలో తమ వాదనలు వినిపించాయి. మేం బిల్లులో కొన్ని సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఈ బిల్లు తీసుకుని రాకపోతే.. కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ స్పందనకు గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ చేసిన వ్యాఖ్యలు కారణం. దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తికి సంబంధించినవని అజ్మల్ అప్పట్లో వాదించారు. వక్ఫ్ బిల్లు ముస్లిం సమాజానికి చెందిన మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదు. ఇది కేవలం ఆస్తుల నిర్వహణకు సంబంధించిన విషయం మాత్రమే. ఈ బిల్లుకు మద్దతిచ్చేవారు, వ్యతిరేకించే వారు ఎప్పటికీ గుర్తుండిపోతారు. పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తులను ఉపయోగించాలి. వారిని అలా వదిలేయకూడదు. వారి ఉన్నతి కోసం మోదీ ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించారు. వీలైనంత త్వరగా దీనికి ఆమోదం లభించాలని ఆ వర్గంలోని పేదలు కోరుకుంటున్నారు. అలాగే రిజిస్టర్ చేసిన ఆస్తి విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరు. ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు, పిల్లలకు వారి హక్కులు దక్కుతాయి. ప్రభుత్వ భూమి విషయంలో వివాదం తలెత్తితే కలెక్టర్ కంటే పైస్థాయి వ్యక్తి తీర్పు ఇవ్వాలంటూ జేపీసీ చేసిన ప్రతిపాదనను మేం అంగీకరించాం అని రిజిజు స్పష్టత ఇచ్చారు. మరోవైపు విపక్షాలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లుకు వ్యతిరేకంగా కోల్‌కతాలో మార్చ్ జరిగింది. ఇక ఈ వక్ఫ్ బోర్డు విషయంతో తాము క్లియర్‌గా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఆ క్రమంలో కేంద్ర, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్‌లలో ఇద్దరు ముస్లిమేతర వ్యక్తులు ఉండాలని నిర్ణయించామన్నారు. అలాగే ఈ వక్ఫ్ బోర్డులల్లో ముస్లిం మహిళలకు చోటు- ఉండడం లేదని తెలిపారు. దీంతో ఈ బోర్డుల్లో ఇద్దరు ముస్లిం మహిళలకు స్థానం కల్పిస్తామన్నారు. మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాదిలో జరగనున్నాయని.. ఆ రాష్ట్రంలో 17 శాతం మైనార్టీల ఓట్లు-ఉన్నాయి. అందుకోసమే ఈ బిల్లును తీసుకు వస్తున్నారంటూ ప్రతిపక్షాలు ఆరోపణ చేస్తున్నాయి. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ్ గోగోయ్ మాట్లాడుతూ.. ఈ బిల్లుపై తప్పు దొవ పట్టించే ప్రయత్నాన్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతేకాకుండా.. ఈ బిల్లు సవరణలు సమర్పించడానికి ఒక ఏడాది ముందు, 2023లో జరిగిన పార్లమెంటరీ కమిటీ-నాలుగు సమావేశాలు జరిగాయని.. వాటిలో దేనిలోనూ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ బిల్లును ఎందుకు ప్రస్తావించలేదని కేంద్ర ప్రభుత్వాన్ని రంజన్ గొగోయ్ సూటిగా ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పై విధంగా స్పందించారు.

# రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు సహకరించండి

**పెట్టుబడులతో ముందుకు వస్తే అభివృద్ధి సాధ్యం**
**నూతన ఆవిష్కరణలకు ఎపి హబ్ కావాలి**
**పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలతో భేటీలో చంద్రబాబు**

**అమరావతి,ఏప్రిల్ 2(జై భీమ్ న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్'ని తీర్చిదిద్దేందుకు... 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటప్రెన్యూర్' సంకల్పాన్ని నిజం చేసేందుకు పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు, ప్రొఫెసర్లు, మేధావులు ముందుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తగా పారిశ్రామిక వేత్తలు రావాలని, నూతన ఆవిష్కరణలకు ఏపీ హబ్ కావాలని, అదే స్థాయిలో పెట్టుబడులు కూడా ఆశిస్తున్నామని అన్నారు. అందిరిలో స్ఫూర్తి నింపేందుకే ఇన్నోవేషన్‌కు హబ్‌కు రతన్ టాటా వంటి గొప్ప వ్యక్తి పేరు పెట్టామని చెప్పారు. బుధవారం సచివాలయంలో పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, విద్యావంతులతో 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' గురించి ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఆర్టీఐహెచ్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న టాటా గ్రూపు, టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ సహా మరికొందరు ప్రముఖులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. భారతీయులు దేశవిదేశాల్లో ఎంటప్రెన్యూర్లుగా ఎదిగారని, అలాగే తలసరి ఆదాయంలోనూ విదేశీయులు కన్నా ఎక్కువ ఆర్జిస్తున్నారని, వారిలో 30 శాతం తెలుగు ప్రజలు ఉన్నందుకు తనకు గర్వంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. నిజానికి ఇప్పుడు తెలుగు ప్రజలు ఈ స్థాయికి చేరుకోవడానికి తాను మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు తీసుకువచ్చిన సంస్కరణల ఫలితమని చెప్పారు. సీఐఐ సమావేశాలు నిర్వహించడం, ఇంజినీరింగ్ కాలేజీలు నెలకొల్పడం, మైక్రోసాఫ్ట్ సహా ప్రముఖ కంపెనీలు ఏర్పాటయ్యేలా చూడటంతో హైదరాబాద్ దశ-దిశ మారిపోయిందన్నారు. నాడు హైదరాబాద్‌ను ఐటీ- హబ్ చేసినట్టు-గానే, ఇప్పుడు అమరావతిని క్వాంటమ్ వ్యాలీ చేయాలనేది తన సంకల్పంగా చెప్పారు. అలాగే 'వన్ ఫ్యామిలీ - వన్ ఐటీ- ప్రొఫెషనల్' అని గతంలో తాను చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలు ఇచ్చాయని గుర్తు చేశారు. భారతీయులు ఎక్కడ ఉన్నా ఆయా ప్రాంతాలను, అక్కడ పరిస్థితులను ఆకళింపు చేసుకుని ప్రతిభతో రాణిస్తున్నారని అన్నారు. దూరం అనేది ప్రపంచంలో ఒక సమస్య కాదన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు అడుగులు వేశామన్నారు. గతంలో తమ ప్రభుత్వం పీ3 కార్యక్రమాన్ని చేపట్టిందని దాంతో కొన్ని కుటు-ంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని... ఈసారి జీరో పావర్టీ- పీ4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్టు- ముఖ్యమంత్రి చెప్పారు. సమాజంలో ఉన్నత వర్గాలు, అట్టడుగున ఉన్న పేదలకు అండగా నిలవడమేనని అన్నారు. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి వారు ఇతరుల సహాయంతోనే పైకి వచ్చారని ముఖ్యమంత్రి వివరించారు. మీరందరూ కూడా సమాజంలో సమానతల కోసం, పేదరిక నిర్మూలనకు కదిలిరావాలని, అందరూ పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. 'వన్ ఫ్యామిలి-వన్ ఎంటప్రెన్యూర్', జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాలు ఎంతో ఉన్నతమైనవని... ముఖ్యమంత్రి ఆశయంపై సమావేశానికి హాజరైన పలువురు హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు వచ్చే ఏడాది కల్లా అమరావతిలో బిట్స్ పిలానీ క్యాంపస్ ఏర్పాటు- చేసి ఫస్ట్ బ్యాచ్ అడ్మిషన్లు చేపడతామని బిట్స్ పిలానీ వైస్ చాన్సలర్ వి.రామగోపాలరావు, అలాగే అమరావతి క్వాంటమ్ వ్యాలీలో కూడా తాము భాగస్వామి కావాలనుకుంటు-న్నామని చెప్పారు. విశాఖపట్నంలో జీఎంఆర్ ఐటీ- ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తామని జీఎంఆర్ సంస్థల అధినేత జీఎంఆర్ అన్నారు. వచ్చే ఐదేళ్లలో 20,000 స్టార్టప్‌లు ఏర్పాటు అయ్యేలా చూడాలనేది ప్రభుత్వ లక్ష్యం. దీంతో లక్ష మందికి ఉద్యోగాలు లభిస్తాయి. 10 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు వస్తాయి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌గా అమరావతి ఉంటుంది. దీనికి గ్రూపు లీడర్‌గా టాటా గ్రూపు ఉంటుంది. ఎల్ అండ్ టీ-, ఎఎంఎన్ఎస్ పార్టనర్లుగా వ్యవహరిస్తాయి. అమరావతి హబ్‌కు రాష్ట్రంలో 5 స్పోక్స్ అనుబంధంగా ఉంటాయి.

# రాహుల్ ఆదేశాల మేరకు బిసి కులగణన





**మా రాష్ట్రంలో ఆమోదించిన బిసి బిల్లును ఆమోదించండి**
**గుజారత్‌లో అమలుచేయాలని మేం కోరడం లేదు**
**మా డిమాండ్‌కు మీరు మోకాలడ్డవద్దు**
**జంతరమంతర్ బిసి ధర్నాలో సిఎం రేవంత్ రెడ్డి**

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 2(జై భీమ్ న్యూస్):**

బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు. అందుకే బీజేపీ కుట్రపూరితంగా జనగణన వాయిదా వేస్తోందని మండిపడ్డారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందుకే కుటగణన చేపట్టామని అన్నారు. బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పానన్నారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇళ్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి 4 అని.. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. తెలంగాణలో కులగణన చేసి బీసీల లెక్క 56.36 శాతం అని తేల్చిందని.. గుజరాత్ సహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదన్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ మొట్టమొదటి సారి కులగణన చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచమన్న డిమాండ్ మాత్రమే కాదు, ఉద్యోగ, విద్య రంగంలో కూడా ఈ పెంపు ఉండాలని నిర్ణయించామన్నారు. రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న వ్యవహారమని.. అందుకే మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు. మేము మా రాష్ట్రంలో పెంచుకుంటాం అన్నాం. మీ రాష్ట్రంలో చేయమని మేము అడగలేదు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి? మా పిల్లల చదువులు, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాల కోసం 42 శాతం ఇవ్వాలని మేం ప్రయత్నం చేస్తుంటే.. మీకు ఏం కష్టం వచ్చింది? మా తీర్మానం ప్రకారం రిజర్వేషన్లు పెంచమని కోరుతూ బీజేపీ నేతలను బీసీ సంఘాలు కలిశాయి. అయినా ఉలుకు లేదు. పలుకు లేదు. అందుకే ఢిల్లీలో బీసీ మహా ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి బీసీ సంఘాలకు ఏర్పడిందని సిఎం రేవంత్ అన్నారు. కురుక్షేత్ర యుద్ధంలో చెప్పినట్టు- 'అయిననూ హస్తిన పోయి రావలె'.. అన్నట్లు ఢిల్లీకి వచ్చి ధర్నా చేస్తున్నారు. మా మీద ఆధిపత్యం చెలాయించాలని చూడొద్దు. నిజాం పాలకులకు ఏ గతి పట్టిందో చూశారు. ఆంధ్రా పాలకులకు ఏం జరిగిందో చూశారు. మీరెప్పుడూ ఢిల్లీలో ఉండరు. గల్లీలోకి రావాల్సిందే. చిన్న సాయం చేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకునే జాతులు మా బీసీ జాతులు. ఈ జాతులకు అన్యాయం చేస్తే ఎలా మర్చిపోతారు? దేశమంతటా మీరు అమలు చేస్తారా లేదా అని నేను అడగడం లేదు. మా తెలంగాణలో తీర్మానం చేసిన ప్రకారం పెంచమని మాత్రమే అడుగుతున్నాను' అని రేవంత్ అన్నారు. రాజకీయ పార్టీలన్నీ వ్యతిరేకించినా సరే అనేక బిల్లులు తెచ్చి చట్టాలు చేశారన్నారు. ట్రిపుల్ తలాఖ్ తెచ్చారని.. ఆర్టికల్ 370 రద్దు చేశారని... వ్యవసాయంపై నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. మరి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఏం సమస్య వచ్చిందని ప్రశ్నించారు. బీసీల కోసం ప్రాణాలు ఇస్తామని బండి సంజయ్ అంటారని.. 'మాకు మీ ప్రాణాలు వద్దు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వండి చాలు' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ గర్జన మహా ధర్నాకు వివిధ పార్టీల ఎంపీలు మద్దు తెలిపారు. అసదుద్దీన్ ఓవైసీ, డీఎంకే కనిమొలి, ఎన్సీపీ ఎంపీ సుప్రియ సూలే మహాధర్నాకు మద్దతు ఇస్తూ ధర్నాలో పాల్గొన్నారు. అలాగే ఈ ధర్నాకు ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు శ్రీహరి ముద్దిరాజు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, బిర్లా ఐలయ్య, వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ కోదండరాం, విహెచ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ హాజరయ్యారు.

# ఎంబీసీ కులాల అభివృద్ధికి బాబు కృషి

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**అమరావతి,ఏప్రిల్ 2(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో ఎంబీసీ కులాల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో ఉన్నారని, ఇళ్ల స్థలాలతో పాటు ఆధార్ కార్డులు, గుర్తింపు కార్డులు అందజేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఎంబీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చనున్నట్లు- తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఎంబీసీ కుల సంఘాల నాయకులతో మంత్రి సవిత భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె ఆ కులాల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, కూటమి విజయంలో ఎంబీసీ కులాలు ముఖ్యపాత్ర పోషించాయన్నారు. సంచార జాతులను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. సమావేశంలో తన దృష్టికి తీసుకొచ్చిన ప్రతి అంశాన్నీ సీఎం చంద్రబాబుకు వివరిస్తానన్నారు. ఎంబీసీ సమస్యలపై సీఎం చంద్రబాబుకు పూర్తి అవగాహన ఉందన్నారు. గత ఎన్నికల సమయంలో సంచార జాతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని స్పష్టంచేశారు. సంచార జాతులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తామన్నారు. ఇళ్ల స్థలాలతో పాటు ఆధార్ కార్డులు, గుర్తింపు కార్డులు మంజూరు చేస్తామన్నారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ఉన్న ఇబ్బందులను తొలగిస్తామన్నారు. కళాకారులకు పెన్షన్ల మంజూరు విషయమై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు- తెలిపారు. సంచార జాతుల పిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్లో అడ్మిషన్లు కల్పిస్తామన్నారు. ఆదరణ పథకంలో భాగంగా సంచార జాతులకు అవసరమైన పరికరాలు సమకూర్చుతామన్నారు. రాష్ట్రంలో బెగ్గింగ్ అనే మాటే వినబడకూడదని సీఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారని మంత్రి సవిత తెలిపారు. అందుకోసమే ఎంబీసీకి చెందిన సంచార జాతులతో స్వయం ఉపాధి పథకాల్లో భాగంగా యూనిట్లు- ఏర్పాటు- చేయనున్నట్లు- తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టు-కున్నారన్నారు. 2014-19 మధ్య బ్యాంకులతో సంబంధం లేకుండా 90 శాతం సబ్సిడీతో సంచార జాతులకు సీఎం చంద్రబాబునాయుడు రూ.30 వేల మేర ఆర్థిక చేయూత అందించారన్నారు. అదే మాదిరిగా ఎంబీసీలకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా అందజేయనుందన్నారు. గతంలో కంటే అదనంగా ఆర్థిక సాయమందించేలా చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. నిరక్షరాస్యత కారణంగానే సంచార జాతులు అభివృద్ధిని నోచుకోలేకపోతున్నాయని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. సంచార జాతుల వారు తమ పిల్లలను విద్యకు దూరం చేయొద్దని సూచించారు. విద్యతోనే ఆర్థికంగా, సామాజికంగా గుర్తింపు లభిస్తుందన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా పిల్లలను బడులకు పంపాలని, సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్ అండగా నిలుస్తారని భరోసా ఇచ్చారు. రెసిడెన్షియల్ స్కూళ్లో సంచార జాతుల పిల్లలకు నేరుగా అడ్మిషన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇదే విషయమై మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు- తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల మాదిరిగా విద్యా సంస్థల్లో రాయితీపై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళతానన్నారు. అర్హులైన సంచార జాతుల విద్యార్థులకు విదేశీ విద్యా పథకం కింద అవకాశం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎంబీసీ నాయకులు మాట్లాడుతూ, గత టీ-డీపీ ప్రభుత్వ హయాంలోనే తమకు న్యాయం జరిగిందని, మరోసారి సీఎం చంద్బరాబునాయుడు అధికారంలోకి రావడంతో, తమ బతుకులకు భరోసా లభించిందని ఆశాభావం వ్యక్తంచేశారు. అనంతరం మంత్రి సవితను ఎంబీసీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని బైపాస్ రోడ్లకు గ్రీన్ సిగ్నల్

**త్వరగా పూర్తి చేసేలా ఆదేశాలు**

**అమరావతి,ఏప్రిల్2(జై భీమ్ న్యూస్):**

రాజధాని అమరావతి ప్రాంతంలో ముమ్మరంగా కార్యకలాపాలు మొదలైన నేపథ్యంలో ఈ ప్రాంతం మీదుగా వెళ్లే బైపాస్ తక్షణమే అందుబాటులోకి వచ్చేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డైరెక్షన్స్ ఇచ్చారు. దీంతో రాజధాని ప్రాంతానికి కీలక జాతీయ రహదారి అందుబాటులోకి రావడమే కాకుండా, అక్కడి నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్‌ను సులువుగా తరలించేందుకు కూడా అవకాశం ఏర్పడుతుంది. కాజా నుంచి గొల్లపూడి మీదుగా చిన్నఅవుటపల్లి వరకు ఉన్న విజయవాడ బైపాస్ (చెన్నై-కోల్‌కతా హైవే బైపాస్) ఉంది. అందులోని కాజా - గొల్లపూడి ప్యాకేజీ 17.88 కిలోమీటర్లు. ఇది రాజధాని ప్రాంతంలోని 9 గ్రిడ్ రోడ్ల మీదుగా వెళ్తుంది. దీనివల్ల ఆయా గ్రిడ్ రోడ్లలో రాకపోకలు సాగించే వారికి ఎలాంటి ఇబ్బందీ ఉండదు. గ్రిడ్ రోడ్ల వద్ద మాత్రం అండర్‌పాస్‌లు లేకుండానే, బైపాస్ నిర్మాణ పనులు పూర్తియయ్యిపోయాయి. దీంతో బైపాస్ క్రాస్ అయ్యేప్రాంతాల్లో ఆ నాలుగు గ్రిడ్ రోడ్లు శాశ్వతంగా మూసుకుపోతాయి. ఈ గ్రిడ్ రోడ్లపై రాకపోకలు సాగించేవారు.. బైపాస్ దాటి వెళ్లాలంటే మరో ప్రత్యామ్నాయ మార్గంలో వెళ్లక తప్పని పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలిసినా గత ప్రభుత్వ హయాంలో ఏమాత్రం పట్టించుకోలేదు. దీంతో ఎన్‌హెచ్ఏఐ అధికారులు పనులు చేసేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగు గ్రిడ్ రోడ్ల వద్ద అండర్‌పాస్‌లు లేని విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి రావడంతో ఎట్టిపరిస్థితుల్లోనూ అక్కడ అండర్‌పాస్‌లు ఉండాల్సిందేనని ఆయన నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆ నాలుగు చోట్ల బైపాస్‌ను కట్‌చేసి, అండర్ పాస్‌ల నిర్మాణానికి అంచనాలు రూపొందించే ఎ÷-లాన్ ఆఫ్ యాక్షన్ జరుగుతుంది. తాజాగా సీఎం చంద్రబాబు, కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రి గడ్కరీతో సమావేశం అయ్యి ఇదే అంశంపై చేర్చించారు. రాజధాని పనులు వేగంగా జరుగుతున్న వేళ మొదట బైపాస్ నిర్మాణం పూర్తిచేయాలని, ఆ తర్వాత నాలుగు గ్రిడ్ రోడ్ల వద్ద అండర్‌పాస్‌లు నిర్మించేలా ఇద్దరూ మాట్లాడుకుని, నిర్ణయం తీసుకున్నారు. ఒకవేళ ప్రస్తుతం బైపాస్ ఆపేసి, నాలుగు చోట్ల అండర్‌పాస్‌ల నిర్మాణం పూర్తిచేయాలంటే మరో 15 నెలల సమయం పట్టే అవకాశం ఉంది. అయితే, తొలుత బైపాస్ పూర్తిచేయడానికే పచ్చ జెండా ఊపారు.. దీంతో ఈ పనులు మరింత వేగంగా సాగనున్నాయి. వర్షాలు మొదలయ్యే లోపు జూన్ ఆఖరుకు బైపాస్ పెండింగ్ పనులు అని పూర్తయ్యి అందుబాటు-లోకి రానుంది.

# రాజమండ్రి చిత్ర లేఖనంపై బాబు సంతకం

**అమరావతి,ఏప్రిల్ 2(జై భీమ్ న్యూస్):**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజముండ్రిలో ఏప్రిల్ 4 న జరగనున్న అమరావతి చిత్రకళ వీధి కార్యక్రమానికి తన మద్దతును ప్రకటిస్తూ, 'అమరావతి' అంశంపై రూపొందిన చిత్రలేఖనానికి తన కుంచెతో రంగులు వేశారు . ఆయన పాల్గొనడం రాష్ట్రంలో కళను ప్రోత్సహించేందుకు, సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించేందుకు ప్రభుత్వానికి కలిగి ఉన్న ప్రాధాన్యతను ప్రతిబింబించింది. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ, ఎన్‌డిఏ ప్రభుత్వం హయాంలో కళాకారులు మరియు సాంస్కృతిక వారసత్వం పరిరక్షించబడతాయి, ప్రోత్సహించబడతాయి, అలాగే గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లబడతాయి అని స్పష్టం చేశారు. అమరావతి చిత్రకళ వీధి వంటి వేదికల ద్వారా కళాకారుల ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయపడుతుందని హామీ ఇచ్చారు. అలాగే, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ నాయకత్వం లో కృషి చేస్తున్న సాంస్కృతిక కమిషన్ చైర్‌పర్సన్ తేజస్విని అభినందించారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలలు, బడుగు పిల్లలకు వారి కళను ప్రదర్శించే అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని ప్రస్తావించడంతో పాటు-, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులకు ఆంధ్రప్రదేశ్‌కి ఆహ్వానం పలికారు. చిత్రాన్ని వేస్తున్న సమయంలో, చిన్నతనంలో చివరిసారి చిత్రలేఖనం చేసిన అనుభూతిని గుర్తుచేసుకుంటూ, మళ్ళీ ఆ అనుభూతిని పొందడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. తేజస్వి మాట్లాడుతూ, కళాకారులకు ఇది బంగారు యుగం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కళలు, సాంస్కృతిక వారసత్వానికి విశేష ప్రోత్సాహం లభిస్తోందని పేర్కొన్నారు.

# ప్రజా సమస్యలపై మండలిలో గళమెత్తాం

**మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు**

**గుంటూరు,ఏప్రిల్2(జై భీమ్ న్యూస్):**

ఎమ్మెల్సీగా ఉన్నా లేకున్నా ప్రజా సమస్యలపై ప్రజలతో కలిసి పోరాడతామని మాజీ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు తెలిపారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రజా సమస్యలపై శాసనమండలిలో రాజీలేని పోరాటం చేసి ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేశారని చెప్పారు. రాజ్యాంగ విలువలకు, లౌకికవాద విధానాలకు కట్టుబడి నిజాయితీ, నిబద్ధతతో పనిచేశామని బుధవారం నాడిక్కడ తెలిపారు. ఎమ్మెల్సీగా కెఎస్.లక్ష్మణరావు మూడుసార్లు గెలుపొందారు. 2007, 2009లో కృష్ణా, గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి, 2019లో పట్టభద్రుల నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. తాజాగా ఆయన పదవీ కాలం మార్చి 29తో ముగిసింది. ఉమ్మడి రాష్ట్రంలో 2007లో శాసనమండలి పునరుద్ధరణ తర్వాత ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల నుంచి పిడిఎఫ్ తరఫున ఎమ్మెల్సీలు ఏడుగురం గెలుపొందాం. మేమంతా కలిసి సామాన్య ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రజాసమస్యలపై ఉమ్మడిగా శాసనమండలిలో పలు అంశాలను లేవనెత్తేందుకు ఒక బృందంగా ఏర్పడ్డార. దీనికి ప్రొగ్రెసివ్ డెవలప్‌మెంట్ ఫ్రంట్ (పిడిఎఫ్) అనే పేరు పెట్టాం. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, రైతులు, కౌలు రైతులు, పేదల అభ్యున్నతి కోసం పనిచేయాలని నిర్ణయించార. ఇదే పద్ధతిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పనిచేస్తున్నారు ప్రజా సమస్యలపై సభలో ప్రస్తావించి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాం. బయట ఉద్యమాలు చేసే ప్రజా సంఘాలకు సంపూర్ణ మద్ధతు ఇస్తూ వచ్చాం అని వివరించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# చిరంజీవితో నాని సినిమా

**అంచనాలను పెంచిన ప్రకటన**



నేచురల్ స్టార్ నాని ఇప్పుడు హీరోగా కన్నా నిర్మాతగానే అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. కారణం ఆయన చేసే ప్రతి సినిమా కూడా సూపర్ హిట్ అవుతుంది. రీసెంట్‌గా కోర్ట్ అనే సినిమాతో పెద్ద విజయం సాధించారు. ఈ క్రమంలో నాని అంటే మంచి సినిమాలు చేస్తాడని ఫ్యాన్స్ తో పాటు ప్రేక్షకులు, కూడా ఫిక్స్ అయ్యారు. ప్రస్తుతం నాని శైలేష్ కొలను దర్శకత్వంలో సొంత బ్యానర్ లో హిట్3 సినిమా చేస్తున్నాడు. అలానే ది ప్యారడైజ్ అనే చిత్రంలోను నటిస్తున్నాడు. అయితే రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నాని తన ఫ్యూచర్ ప్రాజెక్టుల గురించి కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. త్వరలో దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో చిరంజీవి ఓ ప్రాజెక్ట్ చేయనుండగా, దీనికి నాని సహ నిర్మాతగా వ్యవహరించనున్నారు. ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు బాగా ఉన్నాయి. అందుకు కారణం ఈసారి మళ్లీ రక్తం పారాల్సిందే అంటూ శ్రీకాంత్ చాలా వయెలెంట్ సినిమా చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. దీని గురించి తాజా ఇంటర్వ్యూలో నాని మాట్లాడుతూ.. చిరంజీవి గారు అనగానే డ్యాన్స్, యాక్షన్ అని మనం ఒక అభిప్రాయానికి వచ్చేశాం..కానీ ఆయన అంతుకుమించి.. చిరంజీవి కేవలం అది మాత్రమే కాదు.. ఆయన్ని ప్రతి ఫ్యామిలీలో ఒక మెంబర్‌గా భావిస్తాం.. కానీ ఆ విషయాన్ని మనం మర్చిపోయి వేరే దేనిపైన ఫోకస్ చేస్తున్నాం. ఇప్పుడు శ్రీకాంత్ మ్యాడ్‌నెస్‌ని చిరంజీవి గారి సినిమా అంటే అది చాలా సూపర్ కాంబో.. అసలు నా లైఫ్‌లో చిరంజీవి గారి లాంటి స్థాయి వ్యక్తిని పెట్టి నేను ఓ సినిమా తీస్తానని ఎప్పుడూ ఊహించలేదు.. కానీ అనుకోకుండా ఇది కుదిరింది.. ఇది గొప్ప బాధ్యతగా భావిస్తున్నా.. ఖచ్చితంగా ది బెస్ట్ ఇస్తాం అంటూ నాని కామెంట్స్ చేశారు. ప్రస్తుతం నాని చేసిన కామెంట్స్‌తో మూవీపై అంచనాలు అమాంతం పెరిగాయి. నాని, చిరంజీవికి ఈ ప్రాజెక్ట్ మెమోరబుల్‌గా ఉండడం ఖాయమని అంటున్నారు.. ఈ వచ్చే ఏడాది ఈ సినిమా షూటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు.

## అద్భుత చిత్రరాజం..ఆదిత్య 369

అప్పట్లో ఆదిత్య-369 అద్భుత విజయం సాధించింది. అంతేకాదు మంచి సినిమాగా నిలిచింది. దర్శకుడు సింగీతం ఖాతాలో హిట్ పడింది. ఆయన ప్రతిభన్ మరోమరాఉ చాటింది. ఈ సినిమా గురించి ... ఇదేం నేపథ్యంఅని అప్పట్లో చాలామంది సందేహించారు. సినిమా విడుదలై, ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లడం చూసి ఆశ్చర్యపోయారు. దాదాపు 34 ఏళ్ల క్రితం తెరకెక్కిన ఈ సినిమా అధునాతన సాంకేతిక విలువలతో ఈ నెల 4న రీ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు నాటి విశేషాలు పంచుకున్నారు. హాలీవుడ్ మూవీ 'బ్యాక్ టు- ది ఫ్యూచర్' స్ఫూర్తితో 'ఆదిత్య 369' తీశానని అనడాన్ని తిప్పికొట్టారు. ది టైమ్ మిషన్' నవలను తాను కాలేజీ రోజుల్లోనే చదివానని, అందులోని ఆసక్తికర అంశాల గురించి స్నేహితులతో చర్చించేవాడిని. డైరెక్టర్‌ని అయిన తర్వాత ఆ కాన్సెప్టుతో సినిమా చేస్తే బాగుంటుందనిపించింది. ఓ సారి విమాన ప్రయాణం చేస్తుండగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంతో నా ఆలోచన చెప్పా. ఎంతో ఉత్సాహం చూపిన ఆయన 'ఐడియా బాగుంది. తప్పకుండా చేద్దాం' అని అన్నారు. ఇద్దరు ముగ్గురు ప్రముఖ నిర్మాతలకు ఆయనే ఈ కథ వినిపించారు. కానీ, వారికి సైన్స్ ఫిక్షన్ కాన్సెప్టు అర్థం కాలేదు. ఇదేదో ఫాంటసీ సినిమా అనుకున్నారు. కథపై నమ్మకం ఉన్న ఎస్పీబీ పట్టు వదలకుండా.. నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్‌ను సంప్రదించారు. ఆయనకు బాగా నచ్చడంతో సినిమా పట్టాలెక్కింది. హీరో పాత్రకు ముందు నుంచీ బాలకృష్ణనే అనుకున్నాం. స్టోరీ విన్న వెంటనే ఆయన నటించేందుకు అంగీకరించారు. హీరోయిన్‌గా విజయశాంతి బాగుంటుందని కృష్ణప్రసాద్, బాలకృష్ణ అనుకున్నారు. డేట్స్ సర్దుబాటుకాకపోవడంతో ఆమె నటించలేకపోయారు. ఓ దర్శకుడు మోహిని గురించి చెప్పగా.. ఆడిషన్ చేసి కథానాయికగా ఆమెను ఎంపిక చేశాం. బాలీవుడ్ నటుడు టీనూఆనంద్‌ను ప్రొఫెసర్ పాత్రకు తీసుకున్నామని అన్నారు. టైటిల్ విషయంలో కృష్ణప్రసాద్ ఏమైనా అనుకుని ఉండొచ్చుగానీ నేను ముందు నుంచీ 'ఆదిత్య' పేరునే ఫిక్స్ అయ్యా. అలా 'ఆదిత్య 369' అయిందని సింగీతం వివరించారు.





# రెండో సినిమా ప్రకటించిన నీహారిక

## సంగీత్ శోభన్‌తో తదుపరి చిత్రానికి రెడీ

మెగా బ్రదర్ నాగబాబు ముద్దుల తనయ నిహారిక యాంకర్‌గా, హీరోయిన్‌గా,నిర్మాతగా టాలీవుడ్ ఇండస్ట్రీలో సత్తా చాటుతుంది. హీరోయిన్‌గా నిహారిక చేసిన సినిమా ఒక్కటి హిట్ కాలేదు. దాంతో నిర్మాత అవతారం ఎత్తింది. నిహారిక నిర్మించిన కమిటీ కుర్రోళ్లు సినిమా సంచలన విజయం సాధించింది. ముందుగా హీరోయిన్ గా, తర్వాత వెబ్ సిరీస్ ల్లో నటించిందికానీ చివరకు నిర్మాతగా స్థిరపడింది. నిహారిక ఇటీవలే చిరంజీవి విశ్వంభర చిత్రంలోని ఓ పాటలో షూటింగ్ లో పాల్గొంది. ఈ పాటలో సాయిధరమ్ తేజ్ కూడా పాల్గొన్నారు. నటిగా మంచి మార్కులు దక్కించుకోలేకపోయిన నిహారిక నిర్మాతగా సత్తా చాటుతుంది. కొత్త డైరెక్టర్, కొత్త నటీనటులతో చిన్న సినిమాగా వచ్చిన కమిటీ- కుర్రోళ్లు చిత్రం 50 కోట్ల వసూళ్లు సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది.. ఇప్పుడు నిహారిక నిర్మాతగా రెండో సినిమాతో పలకరించబోతుంది. తన రెండు సినిమాని అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాలో ఫుల్ ఫామ్ లో ఉన్న నటుడు సంగీత్ శోభన్ హీరోగా నటించబోతున్నాడు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ సినిమాలతో పాటు- ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ, 3 రోజెస్.. పలు సిరీస్ లతో ఫుల్ ఫేమ్ తెచ్చుకున్న సంగీత్ ఇందులో మెయిన్ లీడ్ పోషించబోతున్నాడు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. ఈ సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. అయితే ఈ ఇద్దరు గతంలో నిహారికతో కలిసి పని చేశారు. నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్సులో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగం అయ్యారు. జీ5తో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రూపొందించిన వెబ్ సిరీస్ 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'కి మానస శర్మ రచయితగా పని చేశారు. 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'లో సంగత్ శోభన్ ప్రధాన పాత్ర పోషించారు. ఇక సోనీ లివ్ రూపొందించిన 'బెంచ్ లైఫ్'కి మానస శర్మ దర్శకురాలిగా పని చేశారు. గతంలో ఈ ముగ్గురు కలిసి అద్భుతాలు చేయగా, ఇప్పుడు ఫీచర్ ఫిల్మ్ సరికొత్త హిస్టరీ క్రియేట్ చేసేందుకు రెడీ అయ్యారు. ఈ ప్రాజెక్ట్‌కి మానస శర్మ కథను అందించగా మహేష్ ఉప్పల కో రైటర్‌గా స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించారు. మన్యం రమేష్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

# చిరంజీవితో వినూత్నంగా వీడియో

చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం మెగా 157-వర్కింగ్ -టైటిల్ ఉగాది నాడు పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన విషయం తెలిసిందే. చిరంజీవి కెరీర్‌లోని ఐకానిక్ పాత్రలనూ, చిత్రబృందాన్ని పరిచయం చేస్తూ వినూత్నమైన వీడియోను మంగళవారం అనిల్ రావిపూడి విడుదల చేశారు. వీడియో ప్రారంభంలో దర్శకత్వ విభాగం సభ్యులు చిరంజీవి పంచబోయే వినోదాన్ని చూసేందుకు ఆసక్తిగా ఉన్నామని చెప్పారు. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో మాస్టర్ పాటపాడుతూ ఎంట్రీ- ఇవ్వగా, చిరంజీవి 'గోదారి గట్టు-' పాట నుంచి కొన్ని లైన్లు ఆలపించి ఎంటర్‌టైన్ చేశారు. ఇలా సాంకేతిక వర్గాన్ని పరిచయం చేస్తూ సగిన వీడియ మెగా అభిమానుల్లో జోష్ నింపింది.




## ఆలియా భట్‌తో పోల్చకండి ప్లీజ్....

# నటి షాలినీ పాండే వెల్లడి

బాలీవుడ్ నటి అలియాభట్‌తో తనని పోల్చి చూడటంపై తనకు ఏమాత్రం నచ్చలేదని నటి షాలినీ పాండే అన్నారు. తనని తనలా గుర్తిస్తే చాలని ఓఇంటర్వ్యూలో చెప్పారు. ప్రేక్షకులు నన్నెంతగానో ప్రేమిస్తున్నారు. వారి ప్రేమాభిమానాలు వెలకట్టలేనివి. కొంతమంది నన్ను నటి అలియాభట్‌తో పోలుస్తూ తమ ప్రేమను తెలియజేస్తున్నారు. మనకు ఇండస్ట్రీలో ఇప్పటికే ఒక అలియా ఉన్నారు. కాబట్టి, ఆమెలా మరొకరు అవసరం లేదు. ఆమెలా ఉండాలని వేరొకరు అనుకోరు. ఎందుకంటే, ఆమె అద్భుతమైన నటి. సినిమాల్లోనే కాదు. నిజ జీవితంలోనూ ఆమె ఎంతో ఉన్నతంగా ఉంటారు. నేను కూడా ఆమె నుంచి ఎంతో స్ఫూర్తి పొందుతుంటానని అన్నారు. నాకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలనేది నా ఉద్దేశం అని షాలినీ పాండే తెలిపారు. 2017లో విడుదలైన 'అర్జున్ రెడ్డి'తో ఆమె హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. తొలి చిత్రంతోనే గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఆమె బాలీవుడ్‌లో సినిమాలు, సిరీస్‌లు చేస్తున్నారు. షాలినీ పాండే ఇటీవల నటించిన వెబ్‌సిరీస్ 'డబ్బా కార్టెల్'. షబానా అజ్మీ, జ్యోతిక కీలక పాత్రల్లో నటించారు. నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.

